# ప్రజాశక్తి

మంగళవారం 7 ఫిబ్రవరి 2023 8 పేజీలు







ప్రకాశం బాపట్ల


## పులా..జంగు పిల్లా..?

- 'సూర్యలంక' ప్రాంతంలో పులి సంచరిస్తుందని ప్రచారం
- తనిఖీలు చేస్తున్న ఫారెస్టు అధికారులు

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

బాపట్ల, సూర్యలంకలోని అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు పలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. సూర్యలంక ఎయిర్‌ఫోర్సు ఉద్యోగులు తాము రోడ్డు దాటి వెళుతున్న పులిని మూడు రోజుల క్రితం చూశామని చెప్పడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలను హెచ్చరిస్తూ ప్రచారం చేశారు. పులి సంచారం విషయాన్ని ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు అక్కడి అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. కానీ ఎక్కడా కూడా పులి సంచరిస్తున్నట్లు ఆనవాళ్లు కనిపించలేదు. ఈ విషయమై జిల్లా అటవీ శాఖాధికారి ఎల్.భీమయ్య మాట్లాడుతూ సూర్యలంకలో పులి సంచారం విషయమై తమ బృందంతో పరిశీలన చేశామన్నారు. ఇసుక ప్రాంతం కావడంతో పులి అడుగుజాడలను గుర్తించే పరిస్థితి లేకపోయిందన్నారు. ఇక్కడి అటవీ ప్రాంతంలో జంగు పిల్లులు అధికంగా ఉంటాయని, బలిష్టంగా ఉన్న జంగు పిల్లులు చూసేవారికి పులి లాగానే అనిపిస్తుందని, ఒకవేళ రాత్రి సమయంలో జంగు పిల్లిని చూసి పులి అనుకున్నారేమో? అనే అనుమానం కూడా ఉందన్నారు. ఒకవేళ పులి ఇక్కడ మూడు రోజులుగా ఉంటే ఖచ్చితంగా మేక లేదా ఏదో ఒక జీవాన్ని వేటాడుతుందని భీమయ్య చెప్పారు. పులి వస్తే నల్లమడ ప్రాంతం నుంచి ఇక్కడికి రావాలని.. మార్గమధ్యలో వేటాడుకుంటూ వస్తుందన్నారు. అలాంటి ఘటనలు ఏమి జరగనందున ఈ ప్రాంతానికి పులి వచ్చే అవకాశం లేదని భావిస్తున్నామని, అయినప్పటికీ తాము పులిని చూశామని ఒకరిద్దరు చెబుతున్న నేపథ్యంలో అటవీప్రాంతంలో విస్తృతంగా గాలింపు చేపట్టామన్నారు. పులి ఈ ప్రాంతంలో లేదని నిర్ధారణ జరిగేంత వరకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## పొగాకు రైతులను వదిలేసిన కేంద్రం

- మాండూస్ వల్ల పంట నష్టం రూ.160 కోట్లకు పైనే..
- తిరిగి సాగు చేపట్టడం వల్ల పెట్టుబడి మరో రూ.120 కోట్లు..
- కేంద్ర బడ్జెట్‌లో పొగాకు రైతులకు సాయంపై మొండిచెయ్యి



మాండూస్ తుపాన్‌తో నీటమునిగిన పొగాకు పంట (ఫైల్)

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

**పొగాకు రైతులను కేంద్రం పూర్తిగా వదిలేసింది. మాండూస్ తుఫాను వల్ల పొగాకుకు జరిగిన నష్టం ఏ పంటకూ జరగలేదు. భారీగా దెబ్బతింది. మిగతా పంటలకు నష్టం జరిగినా వాణిజ్యపంటగా ఉన్న పొగాకు విషయంలో ఎక్కువ పెట్టుబడితో కూడినందున రైతులు నష్టపోయారు. 40 వేల ఎకరాల్లో పూర్తిగా పంట దెబ్బతినగా.. మరో 20 వేల ఎకరాల్లో కొంతమేరకు నష్టం జరిగింది. 60 వేల ఎకరాల్లో పొగాకు పంటలకు నష్టం జరిగింది. ఎకరాకు రూ.40 వేలు నష్టం పరిగణలోకి తీసుకున్నా ఈ రూపేణా రైతులు పెట్టుబడి రూ.160 కోట్లు నేలపాలైంది. మరో 20 వేల ఎకరాల్లో పాక్షికంగా దెబ్బతింది. దీని నష్టం సుమారు రూ.40 కోట్లకు పైగానే ఉంటుందని సమాచారం. ఇలా రూ.200 కోట్లకుపైగా తుపానుకు రైతులు నష్టపోయారు.**

ఇప్పుడు తిరిగి సాగు కూడా చేపట్టారు. నాట్లు వేస్తున్నారు. ఇందుకోసం పెట్టుబడి రూపేణా మరో రూ.120 కోట్లకు పైగానే పెట్టుబడి పెట్టారు. బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులు మొదటిసారి సాగుకు సరిపోయాయి. పంట చేతికి అందే దశలో తుపాను వల్ల భారీ నష్టం తప్పలేదు. తోటలు నిలువునా ఎండిపోవడంతో పీకేశారు. తిరిగి నాట్లు వేశారు. ఎదుగుదల దశలో ఉన్నాయి. మొక్కలకు మళ్లీ నీరుపెట్టడం కోసం బాగా అవస్థలు పడుతున్నారు. మొదట్లో వేసిన తోటలు అక్కడక్కడా కొద్దిగా ఉన్నాయి. క్యూరింగు చేస్తున్నారు. ఈ సమయంలో ఆకుకొట్టడం, క్యూరింగు చేయడం వంటి పనులు ముమ్మరంగా సాగేవి. ఇప్పుడు కూలీలకు కూడా పనుల్లేవు. రైతులు ఇంత నష్టం జరిగితే కేంద్రం చేతులెత్తేసింది. రైతుసంఘాలు పొగాకు బోర్డు వద్ద ఆందోళనలు చేశాయి. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా పొగాకు రైతులను ఆదుకోవాలని బోర్డు ఈడీకి వినతిపత్రం ఇచ్చారు. తీసుకున్న రుణాలను వడ్డీ లేకుండా రీషెడ్యూల్ చేసి కొత్త అప్పులు ఇవ్వాలని రైతులు కోరారు. బోర్డు అధికారుల్లో చలనం లేదు. కేంద్రానికి అసలు పట్టలేదు. రైతులను పూర్తిగా వదిలేశారు. రుణాలు రీషెడ్యూల్ చేయగపోగా కొత్త అప్పులు కూడా ఇవ్వడం లేదు. రూ.10 వేలు ఇవ్వడానికి బ్యాంకులు అంగీకరించాయి. బ్యాంకర్లతోనూ బోర్డు అధికారులు, రైతులు సమావేశమయ్యారు. ఇదే విషయం చెప్పారు. కొత్త అప్పులు ఇవ్వాలని, వడ్డీ లేకుండా రీషెడ్యూల్ చేయాలని కోరారు. బ్యాంకులు సరిగా స్పందించలేదు. ఇక కేంద్ర బడ్జెట్‌లో ▶ 2లో

## అంగన్‌వాడీల ఆగ్రహం

- కనీస వేతనం రూ.26 వేలివ్వాలి
- ఫేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్
- కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా



కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీలు

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

**సమస్యలు పరిష్కరించని ప్రభుత్వ తీరుపై అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని పెద్ద ఎత్తున నినదించారు. అనంతరం కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.**

అంగన్‌వాడీలకు కనీసవేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ప్రకాశం భవనం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి రెండు వేల మంది అంగన్‌వాడీలు హాజరయ్యారు. ధర్నా కార్యక్రమానికి ఆఫీస్ బేరర్ వై.సత్యవతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ గత 48 సంవత్సరాలుగా గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఆహారం, ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాలు, పరిశుభ్రతపై అనేక రకాల సేవలు అందిస్తున్నామన్నారు. కనీస వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసిడిఎస్‌ను సంస్థాగతం చేయాలని కోరుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదన్నారు. విపరీతమైన పనిభారం, రకరకాల యాప్‌లు, కొత్తగా ఫేస్ మాస్ యాప్‌తో అంగన్‌వాడీలు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారన్నారు. తక్షణమే అంగన్వాడీల సమస్యలన్నీ పరిష్కారం చేయాలన్నారు. తమ పోరాట ఫలితంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు జీవో ఇచ్చిందన్నారు. అంగన్‌వాడీల ఆధార్ కార్డు నెంబర్ కొట్టగానే ప్రభుత్వ ఉద్యోగిగా రావటంతో సంక్షేమ పథకాలు ఏవీ అమలు కావడం లేదన్నారు. సందర్శన పేరుతో ఫుడ్ కమిషనర్ వేధిస్తున్నారన్నారు. అంగన్‌వాడీలను అవమానకరంగా మాట్లాడుతున్నారని, ఇందుకు కమిషనర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గ్యాస్ బిల్లు విపరీతంగా పెరిగిందని, గ్యాస్ సిలిండర్‌ను కేంద్రమే ఇవ్వాలన్నారు. తమ సమస్యలు పరిష్కారం లేకపోతే చలో విజయవాడ నిర్వహిస్తామని హెచ్చరించారు. సిఐటియు అధ్యక్షులు కాలం సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే వైసిపికి పడుతుందన్నారు. అంగన్‌వాడీలకు సిఐటియు ఎప్పుడూ మద్దతుగా ఉంటుదన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు ప్రసంగించారు. ధర్నా శిబిరం వద్దకు వచ్చిన జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు మాట్లాఉతూ తమ పరిధిలో సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సంయుక్త సమావేశం వేసి సమస్యలు పరిష్కరిస్తామని, మిగిలిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ధర్నా కార్యక్రమంలో యూనియన్ నాయకురాళ్ళు సుజాత, ధనలక్ష్మి, పోలమ్మ, నిర్మల, మల్లేశ్వరి, సుభాషిణి, మహాలక్ష్మి, ముంతాజ్ బేగం, సుబ్బమ్మ, ఆయా ప్రాజెక్టుల నుంచి ముఖ్య నాయకులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల ర్యాలీని అడ్డగిస్తున్న పోలీసులు

## ర్యాలీ అడ్డగింత

- పోలీసులకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు మధ్య తోపులాట
- కలెక్టరేట్ వద్ద బైటాయింపు


**ప్రజాశక్తి-బాపట్ల రూరల్**

అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫేస్ యాప్ అటెండెన్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం బాపట్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బాపట్ల ఎన్‌జిఒ హోమ్ నుంచి కలెక్టరేట్ వరకు సాగింది. ఈ ర్యాలీలో జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చారు. సమస్యలు పరిష్కరించేవరకు కదిలేది లేదని బైఠాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు వెళ్తున్న ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారిరువురి మధ్య తోపులాట జరిగింది. పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి కార్యకర్తలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులకు పోలీసులకు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిహెచ్.మజుందార్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి ఎలిజెబెత్ రాణి, జిల్లా అధ్యక్షులు కె.ఝాన్సీ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు శైలశ్రీ, బ్యూల ప్రమీల, అనిత, శారదా, రాణి, ఝాన్సీ, రమాదేవి, శిరీష, గీత, సిఐటియు నాయకులు తిరుమలరెడ్డి, ప్రతాప్ కుమార్, బి హనుమంతరావు, ప్రతాప్, సుధాకర్, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ కె.శరత్, బాపట్ల ఆటో యూనియన్ కార్యదర్శి బుచ్చిరాజు పాల్గొన్నారు.

# పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-పిసిపల్లి**

గృహ సారధులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. గృహసారధుల మండల స్థాయి సమావేశం కన్వీనర్ శీలం సుదర్శనం అధ్యక్షతన వెలుగు కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గృహ సారధులు ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్తాల జయమ్మ, సొసైటీ అధ్యక్షుడు పోలు జయరామిరెడ్డి, మురుగుమ్మి ఎంపిటిసి చెరుకూరి సతీష్, వైసిపి యూత్ నాయకుడు మేకల మాల్యాద్రి, నాయకులు పులి వెంకటేశ్వరరెడ్డి, బొడ్డుబోయిన వెంకటేశ్వర్లు, దొడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.**వెలిగండ్ల :** అవసరమైతే కార్యకర్తల కోసం ప్రాణాలనైనా ఇస్తానని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గృహసారధులకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 12 సచివాలయాలకు 36 మంది సచివాలయ కన్వీనర్లను నియమించినట్లు తెలిపారు. 172 మంది వాలంటీర్లు ఇద్దరు చొప్పున 344 మంది గృహ సారధులు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



వెలిగండ్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్

## టిడిపి నేత వెంకటస్వామి మృతి

**చీమకుర్తి :** టిడిపి సీనియర్ నాయకులు, చీమకుర్తి మాజీ ఉపసర్పంచి చలువాది వెంకట స్వామి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్, టిడిపి జిల్లా నాయకులు మన్నం ప్రసాదు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ కొత్తపు రాఘవరావు, వైస్ ఛైర్మన్ కందిమళ్ల గంగాధరరావు, టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, సూరంపల్లి హనుమంతరావు, రావిపాటి రాంబాబు, సాంబ్రా లాంజనేయులు, రావిపాటి సుబ్బా రావు, కంకణాల బుజ్జి, సూరంపల్లి రామకృష్ణ,గొల్లపూడి కోటేశ్వరరావు, పిడతలపూడి వెంకటేశ్వర్లు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.


వెంకట స్వామి(ఫైల్)

## హబీబుల్లాకు సత్కారం

**మార్కాపురం రూరల్ :** ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీ సంక్షేమ సలహాదారుడు డిఎస్. హబీబుల్లా సోమవారం మార్కాపురానికి వచ్చారు. ఈ సందర్భంగా కంభం రోడ్డులోని బీసీ భవన్‌లో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీల ఐక్యవేదిక అధ్యక్షుడు మీర్జా షంషీర్ అలీ బేగ్, ప్రధాన కార్యదర్శి పిఎల్‌పి.యాదవ్ ఆధ్వర్యంలో హబీబుల్లాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ ఉస్మాన్,షేక్ ఖాలిద్, గౌస్ మొహిద్దీన్, బీసీ నాయకులు నాగం రామకష్ణ యాదవ్, జానీ బాషా, శివ ప్రకాష్ ఎస్‌సి,ఎస్‌టి, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇశ్రాయేలుకు నివాళి

**పిసిపల్లి :** మండలపరిధిలోని వెంగళాయపల్లికి చెందిన వైసిపి నాయకులు అత్తాల ఇశ్రాయేలు అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ ఇశ్రాయేలు మృతదేహాన్ని సోమవారం సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వైసిపి నాయకుడు చెరుకూరి సతీష్, గృహ సారధుల మండల కన్వీనర్ శీలం సుదర్శనం, ఏరువ నరసింహం, వైసిపి యూత్ నాయకుడు మేకల మాల్యాద్రి తదితరులు ఉన్నారు.

## పొగాకు రైతులను వదిలేసిన కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

పొగాకు రైతులకు ఏమైనా న్యాయం చేస్తారని ఆశగా ఎదురుచూశారు. సిగరెట్లపై సెస్‌లు పెంచారే తప్ప పొగాకు రైతులకు ఏమీ చేయలేదు. కనీసం పరిహారం కూడా లేదు. రుణాల రీషెడ్యూల్‌కు కూడా ఆదేశాలు ఇవ్వలేదు. మరోవైపు ఈ నెల 24 నుంచి పొగాకు కొనుగోళ్లు మొదలు కానున్నాయి. పంట 80 శాతానికి పైగా దెబ్బతింది. అమ్మడానికి పెద్దగా ఏమీ లేదు. ఇప్పుడు సాగు చేసినందున జాప్యం జరిగే అవకాశం ఉంది. పొగాకు రైతులకు వర్షాల వల్ల రూ.200 కోట్ల వరకూ నష్టం జరిగ్గా ఇపుడు అదనంగా పెట్టుబడి భారం రూ.120 కోట్ల వరకూ ఉంది. ఇలా రూ.300 కోట్లకు పైగానే రైతులు పొగాకుపై పెట్టారు. ఎంత మేరకు తిరిగి చేతికి వస్తుందనేదీ నమ్మకం లేదు. కేంద్రం మాత్రం నిలువునా ముంచింది.

**ఈ నెల 9న ధర్నా**

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడంపైనా, పొగాకు రైతులను ఆదుకోవడంలో విఫల మైనందున కలెక్టరేట్ సమీపం లోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఈ నెల 9న ధర్నా చేపడుతున్నట్లు రైతుసంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ చుండూరి రంగారావు తెలిపారు. రైతుసంఘాల నేతృత్వంలో జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన రైతులను కోరారు.

### సర్టిఫికెట్లు పోయినవి.

నేను ,మా స్వగ్రామమైన చందలూరు నుండి, మోటార్ సైకిల్ పై నా సర్టిఫికెట్లు తీసుకొని ఈ నెల మూడవ తేదీన, అద్దంకి వెళుతుండగా ,సర్టిఫికెట్లు ఉన్న బ్యాగు ఎక్కడో జారిపోయినది .ఎంత వెదికినా దొరకలేదు. ఆ బ్యాగులో నా 10వ తరగతి, ఇంటర్మీడియట్, బీటెక్ (సి.ఎమ్.ఎమ్,పిసి) ఒరిజినల్ సర్టిఫికెట్లు ఉన్నవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

**పెంట్యాల చెంచునాయుడు.**
**S/o. శ్రీనివాసరావు.**
**చందలూరు (గ్రామం).**
**జె. పంగులూరు (మండలం).**
**బాపట్ల (జిల్లా)**
**సెల్:8309126188.**

### మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : కందుకూరు
**ఈ.పి.నెం.70/2017 - ఓ.ఎస్.నెం.145/2013**

**సూరిశెట్టి ప్రభాకర రావు ... డి. హెచ్.ఆర్.**
వర్సెస్
**భాస్కరుని వెంకట కృష్ణమూర్తి ... జె.డి.ఆర్.**

**వేలం ప్రకటన**

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన శ్రీ సూరిశెట్టి ప్రభాకర రావు తనకు రావలసిన డిక్రీ తాలుకూ బాకీ వసూలు నిమిత్తం సదరు భాస్కరుని వెంకట కృష్ణమూర్తికి సంబంధించిన దిగువ కనపరచిన ఉమ్మడి కుటుంబ ఆస్తి నుండి అతనికి చెందినటువంటి 1/3వ భాగం ఆస్తిని వేలం జరిపించి సదరు వేలం ద్వారా నా క్లయింటు తన బాకీని వసూలు చేయుటకు కోర్టువారు అనుమతించియున్నారు. వేలం **తేది 27-02-2023** గా నిర్ణయించినారు. కావున పాటదారులెవరైనా ఉన్న యెడల అట్టి వారు వేలం **తేది: 27.02.2023**గా **ఉదయం 10.30 నిముషములకు** పై కోర్టు నందు జరుపబడు వేలం నందు పాల్గొనవలసినదిగా ఇందుమూలంగా తెలియపరచడమైనది.

**ఆస్తి వివరములు**

పాకలగ్రామ పంచాయితీ, పాకల గ్రామము, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, దొరు నెం.404, విస్తీర్ణము యం0.10 సెంట్లు, స్వభావము: ఆర్.సి.సి. బిల్డింగ్ మరియు ఖాళీ స్థలమునకు **హద్దులు: తూర్పు:** దబ్బుగొట్టు రమణయ్య ఇల్లు, **దక్షిణం:** వడ్లమూడి క్రిష్టయ్య పశువులపాక, **పడమర :** రాజబాట, **ఉత్తరం:** 10 అడుగుల వరసంధు, ఈ హద్దులలోని ఉన్నటువంటి ఆర్.సి.సి. బిల్డింగు మరియు ఖాళీ స్థలమునందు జె.డి.ఆర్ కు సంబంధించిన 1/3 వ భాగము మాత్రమే.

// కోర్టు ఉత్తర్వుల మేరకు //

D.H.R. Value : **Rs.2,66,667/-**
Amina Value : **Rs.3,25,000/-**
Market Value : **Rs.4,00,000/-**

**తేది: 06-02-2023**
**స్థలం: కందుకూరు**

**కొమ్మన మల్లిఖార్జున రావు**
డి. హెచ్.ఆర్. అడ్వకేట్
సింగరాయకొండ.

### BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE,
### Arbitration Claim Petition No.13/2021

Between :
M/s. **Shri Ram Chits (P) Limited,**
Ongole-2 Branch ...Disputant
And
**Purini Niranjan**
& Others ... Opponents

Notice to 4th Opponent :
**Muchu Veeraiah, S/o. Siddaiah,**
R/o. D.No.39-6-23, 3rd line,
Gopal Nager, Ongole Post and
Mandal, Prakasam Dist- 523001.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 13,56,382/- (Rupees Thirteen Lakhs Fifty Six thousand Three hundred and Eighty two only) against you and you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) inperson on the date 09/02/2023 at O/o Deputy Registrar of Chits, Ongole, 10.30 A.M. in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

**DEPUTY REGISTRAR OF CHITS,**
**ONGOLE, PRAKASAM DIST.**

### మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు
**ఓ.ఎస్.నెంబర్ : 31/2015**

నవులూరి అరుణ ....వాది
వర్సెస్
గట్టినేని చిరంజీవి(డైడ్) మరియు ఇతరులు
...... డిఫెండెంట్స్

**To**
1.గట్టినేని అనుషా తండ్రి లేట్ చిరంజీవి మారెళ్ళ గుంట పాలెం పెద్దకొత్తపల్లి పంచాయతీ మద్దిపాడు మండలం
2.గట్టినేని అర్జున్ తండ్రి లేట్ చిరంజీవి మారెళ్ళగుంటపాలెం, పెద్ద కొత్తపల్లి పంచాయతీ మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబర్ గల కేసులో మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసినారు సదరు ఉత్తర్వుల మేరకు 16 .2 .2023 న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లాయర్ గారి ద్వారా గాని హాజరు కావాల్సి ఉన్నది లేని యెడల మీ పరోక్షంలో విచారణ జరిపి తగు ఉత్తర్వులు జారీ చేయడమైనది

// కోర్టు వారు ఉత్తర్వుల మేరకు //

**ఇట్లు**
**ఆళ్ల హరిబాబు**
**అళ్ళ రవిచంద్ర**
**వాదుల తరపు**
**న్యాయవాదులు, ఒంగోలు**

### మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**ఓ.ఎస్. నెం: 108/2018**

చింతగుంట్ల శ్రీనివాసరావు మరియు వగైరాలు ..వాది
వర్సెస్
బత్తుల సీతారాములు మరియు వగైరాలు ... ప్రతివాదులు

టు,
**D4)** బత్తుల ఏడుకొండలు, తండ్రి పెద్ద వెంకట సుబ్బయ్య,
**D5)** బత్తుల శ్రీను, తండ్రి పెద్ద వెంకట సుబ్బయ్య,
**D6)** బత్తుల వరలక్ష్మి, భర్త సుబ్బారావు, పై వారి నివాసము ధర్మవరం గ్రామం, మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

**నోటీసు**

వాది పర్మినెంట్ ఇంజక్షన్ నిమిత్తం మీపై పై నంబరు దావా వేయగా, మీ నోటీసు నిమిత్తము తేదీ: 10-02-2023 కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**

**వాయిదా తేదీ :10-02-2023** **ఇట్లు**
**గాలిముట్టి పెద్దయ్య,**
**తాటికొండ రామ మోహనరావు,**
**వాది తరపు న్యాయవాదులు,**
**పొదిలి, ప్రకాశం జిల్లా.**
**సెల్ :8341066684**

### దావా సమను
### మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**I.A. 177 / 2021**
in
**O.S. 165/2015**

Between:-
పోతిని రజనిరాణి @ రజని ....పిటీషనరు/వాది
VS
1. రాయినీడి శ్యామల దేవి @ వగయిరా
... రెస్పోండెంట్స్ / ప్రతివాదులు

**To,**
**[ Respondnet.No.4 ]**
కంకణాల శ్రీలక్ష్మి, D/o సుబ్బన్న,
R/o కేఆర్ పురం, బెంగుళూర్ టౌను,
కర్నాటక రాష్ట్రం.

పై కోర్టు నందు వాది, పిటిషన్ పరిహారం నిమిత్తం, మీ పై పిటిషన్ దాఖలు చేయగా, సదరు పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది.16-02-2023. కావున మీరు పై కోర్టు వారి యెదుట వాయిదా తేదీ.16-02-2023 న ఉదయం గం.10-30 ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందు మూలంగా తెలియ చేయుటమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు//

**వాయిదా తేదీ: 16.02.2023.**
పర్చూరు **పోతిని సురేంద్ర**
**తేదీ:1-2-2023** **దగ్గుబాటి రాఘవయ్య చౌదరి**
వాది తరపు అడ్వకేట్లు,పర్చూరు

### దావా సమను
### మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**I. A. 401/2021**
in
**O.S. 165/2015**

Between:-
పోతిని రజని రాణి @రజని ... పిటీషనరు/వాది
V/S
1.రాయినీడి శ్యామలదేవి & వగైరా
...... రెస్పోండెంట్స్ / ప్రతివాదులు

**To,**
**[ Respondnet.No.8 ]**
యార్లగడ్డ సురేష్ S/o నాయుడమ్మ,
R/O డోర్ నెం. 9-157-, గోడమూలబజారు,
కారంచేడు గ్రామం & మండలం, బాపట్ల జిల్లా

పై కోర్టు నందు వాది, పిటిషన్ పరిహారం నిమిత్తం, మీ పై పిటిషన్ దాఖలు చేయగా, సదరు పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది.16-02-2023. కావున మీరు పై కోర్టు వారి యెదుట వాయిదా తేదీ.16-02-2023 న ఉదయం గం.10.30 ని. కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందు మూలంగా తెలియ చేయుటమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు//

**వాయిదా తేదీ: 16.02.2023.**
పర్చూరు **పోతిని సురేంద్ర**
**తేదీ:1-2-2023** **దగ్గుబాటి రాఘవయ్య చౌదరి**
వాది తరపు అడ్వకేట్లు,పర్చూరు

### దావా సమను
### మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**O.S. 197/2022**

Between.
కరణం శ్రీనివాసరావు ...వాది
V/S
1. నరవ సుధారాణి.
2. కరి వెంకటనారాయణ ...ప్రతివాదులు

**To,**
**D1)** నరవ సుధారాణి. W/o వెంకట కృష్ణ.
R/o ఫ్లాట్ నెం. 208, వెంకట సాయి అపార్ట్మెంట్స్, శ్రీ నగర్ కాలనీ, నల్గొండ పోస్ట్ & మండలం.
తెలంగాణ రాష్ట్రం.

పై కోర్టు నందు వాది ప్రైవేట్ పరిహారం నిమిత్తం, మీ పై దావా దాఖలు చేయగా, సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది. 16-03-2023. కావున మీరు పై కోర్టు వారి యెదుట వాయిదా తేదీ.16-03-2023 న ఉదయం గం. 10.30 ని. కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందు మూలంగా తెలియ చేయుట మైనది.

**వాయిదా తేదీ: 16-03-2023.**
**పర్చూరు**
**తేదీ : 01-02-2023**

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు//

**పేర్ని సుధాకరావు**
వాది తరపు అడ్వకేటు.
పర్చూరు

# పోలీసు స్పందనకు 39 అర్జీలు

## స్పందన ఫిర్యాదుదారుడు పోలీసు స్టేషన్ల చుట్టూ తిరగకూడదు: ఎస్పీ

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను స్వయంగా జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్పీ వారి సమస్యలు విని, ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. స్పందనలో ఫిర్యాదు చేసిన వ్యక్తి పదేపదే పోలీసు స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉండకూడదని, పోలీస్ అధికారులే స్వయంగా బాదితుల వద్దకు వెళ్లి విచారించి సకాలంలో



బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్న బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

చట్టపరిధిలో ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తామని ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలతో 39 మంది ఫిర్యాదుదారులు జిల్లా ఎస్పీకి వారి సమస్యలు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి పి మహేష్, స్పందన ఇన్‌స్పెక్టర్ వి మాలకొండయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 'వెలుగొండ'కు రూ.3వేల కోట్లు కేటాయించాలి: సిపిఎం

**ప్రజాశక్తి-కనిగిరి**

శ్రీపూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.3 వేల కోట్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం పిసి కేశవరావు అధ్యక్షతన కనిగిరి సుందరయ్య భవనంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ నీటి సౌకర్యం లేని కనిగిరి ప్రాంతానికి రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసిపి ఎన్నికల వాగ్ధానంలో చేసిన వెలుగొండ ప్రాజెక్టు పనులు తిరిగి ఎన్నికల సమీపిస్తున్న ఇంత వరకూ పూర్తిచేయలేదన్నారు. ప్రనటనలే తప్ప ఆచరణలో అమలు జరగడం లేదన్నారు. ప్రాజెక్టు రిజర్వాయర్ పనులతోపాటు కాలువ నిర్మాణాలు కూడా పూర్తి చేయాలన్నారు. నిర్వాసితులకు పునరావాస ప్యాకేజిని కూడా వెంటనే ఇవ్వాలి డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్టుతోనే కనిగిరి ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. పిసిపల్లి మండలాన్ని కూడా వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలన్నారు. కనిగిరి ప్రాంతంలో నీటి కాలుష్యం వలన కిడ్నీ వ్యాధి ప్రబలినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కనిగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు ఇంటింటి కుళాయి ద్వారా సాగర్ నీటిని సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఊసా వెంకటేశ్వర్లు, ఉసా రాజ్యం, పిల్లి తిప్పారెడ్డి, బడుగు వెంకటేశ్వర్లు, కె మాల్యాద్రి, రాయల మాలకొండయ్య పాల్గొన్నారు.

## ఆర్చి నిర్మాణ పనులు పరిశీలన

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

శింగరాయకొండలో వైసిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ ఆర్చిని నిర్మిస్తున్నారు. ఆర్చి నిర్మాణ పనులు మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డి సోమవారం పరిశీలించారు. శింగరాయకొండలోని బాలాజీ నగర్ వద్ద జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న ఆర్చి, రాజశేఖర్‌రెడ్డి విగ్రహం నిర్మాణ పనులను బాలినేని పరిశీలించారు. పనులు పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆర్చి, వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు బాలినేని తెలిపారు. ఈ కార్యక్రమంలో యన్నాబత్తిన వెంకటేశ్వరరావు, శీలం రాము, గూడూరి రవీంద్రబాబు, అయినా బత్తిన ఘన శ్యామ్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాపూరి ప్రభావతి, గోగినేని వెంకటేశ్వర్లు, దేవస్థానం చైర్మన్ పామర్తి మాధవరావు, గోకరాజు పాపయ్య నాయుడు, షేక్ కరీం, ఎస్‌కె సలీం బాషా, షేక్ పటేల్, షేక్ అబ్దుల్లా, సవలం కోటేశ్వరరావు, సోమిశెట్టి సురేష్ పాల్గొన్నారు.

## 330 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

**ప్రజాశక్తి-కొండపి**

అక్రమార్కులు నిల్వ ఉంచిన రేషన్ బియ్యం నిల్వలపై జిల్లా విజిలెన్సు అధికారులు దాడి చేసి పట్టుకున్న సంఘటన నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో సోమవారం చోటు చేసుకుంది. ఒంగోలు విజిలెన్సు డిఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పొదిలిరోడ్డులోని పద్మావతి రైస్‌మిల్లు సమీపంలోని ఓ గోదాములో అక్రమార్కులు సుమారు 330 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచారని చెప్పారు. ఈ బియ్యం మండలంలోని పలు దుకాణాల నుంచి సేకరించి, ఇక్కడకు తీసుకొచ్చి డంప్ చేశారన్నారు. డంప్ చేసిన బియ్యాన్ని వేరే గోతంలోకి మార్చి ఎగుమతి చేసేందుకు సిద్ధంగా ఉంచారన్నారు. అంతేకాక వేరు ప్రాంతం నుంచి ఓ ఆటోలో సుమారు 70 బస్తాలకు పైగా బియ్యాన్ని గోదాముకు అక్రమారులు తరలించారు. వీటన్నింటిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. గోదాము ఆవరణలో సుమారు 50 రేషన్ బియ్యం గోనె సంచులను గుర్తించామన్నారు. అవి ఎక్కడ ఉంచి వచ్చాయి? ఎలా వచ్చాయి? వాటి వివరాలు కూడా సేకరిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం వీటిని తరలిస్తున్న సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సింగరాయకొండ ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించామన్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసిన్నట్లు ఆయన చెప్పారు. ఈ దాడిలో సిఐ సుబ్బారావు, ఎస్ఐ నాగేశ్వరరావు, ఎంఆర్ఒ శామ్యూల్‌పాల్, ఈడిటి రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ సురేష్, చిన్నకృష్ణులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి కలెక్టర్ అభినందన

**ప్రజాశక్తి-దర్శి:** దర్శి విద్యార్థి మాడపాకుల శైలజ అంతర్జాతీయ తైక్వాండో పోటీలకు అర్హత సాధించింది. అందులో భాగంగా శైలజ ఇన్‌స్ప్రేషన్ కోచ్ కెవిజి కీర్తి సోమవారం శైలజను కలెక్టరు దినేష్‌కుమార్ వద్దకు తీసుకెళ్లింది. ఈ సందర్భంగా శైలజను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో ప్రతిభ చూపి జిల్లాకు, రాష్ట్రానికి మంచిపేరు తేవాలన్నారు. శైలజను అభినందించిన వారిలో జిల్లా విద్యాశాఖాధికారి విజయభాస్కర్, డిఎస్‌బిఒ రాజేశ్వరి, సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారావు, హనుమంతరావు, వీరయ్య ఉన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గిద్దలూరు వాసికి స్థానం

**ప్రజాశక్తి-గిద్దలూరురూరల్**

మండల పరిధిలోని పొదలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మొర్రి పిచ్చయ్యకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం దక్కింది. పిచ్చయ్య ఉపాధ్యాయుడిగా పని చేస్తూ యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ ఏర్పాటు చేసి 15 సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, సామాజిక సేవలను అందిస్తున్నారు. కరోనా కాలంలో ప్రైవేట్ ఉపాధ్యాయులకు, నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆయన సతీమణి తిరుపతమ్మ సొసైటీ అధ్యక్షురాలుగా ఉంటూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పిచ్చయ్య దంపతులకు 2023 తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఎక్సలెన్సి అవార్డు దక్కింది.

## బ్యాంకు మిత్రలపై డ్వాక్రా మహిళల ఫిర్యాదు

**ప్రజాశక్తి-కర్లపాలెం**

కర్లపాలెంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై డ్వాక్రా మహిళలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. కర్లపాలెం బ్రాంచ్ అనుబంధంగా ఉన్న పెద గొల్లపాలెం పంచాయతీకి చెందిన (బిజినెస్ కలెక్షన్) బీసీ పాయింట్ నిర్వాహకుడు గతంలో రూ.50 లక్షలు పైగా కట్టించుకుని పరారయ్యాడు. ఈ విషయంపై అప్పట్లో బ్యాంకు దగ్గర ఆందోళన చేయగా యూనియన్ బ్యాంక్ అధికారులు మీ అందరికీ న్యాయం చేస్తామంటూ తమకు భరోసా ఇచ్చారని, అయితే నేడు తమకు నోటీసులు పంపించడం సరైన పద్ధతి కాదని డ్వాక్రా మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు మిత్ర చాలా సేవలు అందిస్తారు. ఖాతా తెరవడం, నగదు జమ చేయడం, విత్‌డ్రా చేసుకోవడంతో పాటు వేర్వేరు ప్రభుత్వ స్కీమ్‌లను ప్రజలకు చేరువ చేసే బాధ్యత బ్యాంక్ మిత్రది. కానీ కర్లపాలెం యూనియన్ బ్యాంకు మిత్ర అధికారులు మాత్రం డ్వాక్రా మహిళలు కట్టిన నగదు మాత్రం జమ చేయకపోవడంతో బ్యాంకు అధికారులు డ్వాక్రా మహిళలకు నోటీసులు ఇవ్వడంతో పెదగొల్లపాలెం పంచాయతీ డ్వాక్రా మహిళలు బ్యాంకు అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. డ్వాక్రా మహిళలు సర్పంచి యల్లావుల సురేశ్‌రాదవ్(నాని) ఆధ్వర్యంలో కర్లపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**ప్రజాశక్తి-ఒంగోలు క్రైం**

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం ఒంగోలు రామ్‌నగర్ 6వ లైను ఎదురు చోటుచేసుకుంది. జిఆర్‌పి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడికి సుమారు 30 సంవత్సరాలు ఉంటాయని, అతని మెడలో నల్లతాడు దానికి ప్లాస్టిక్ శిలువ బొమ్మ ఉందని తెలిపారు. అతని ఒంటిపై పింక్ రంగు చొక్కా, సిమెంట్ రంగు ప్యాంటు ధరించి ఉన్నాయన్నారు. మృతుడు ఎవరనేది ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదని తెలిపారు. జిఆర్‌పి ఎఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా గుర్తులనుబట్టి వివరాలు తెలిస్తే 9490566577, 9494684304 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## బైకు అదుపు తప్పి యువకుడు మృతి

**ప్రజాశక్తి-కొండపి**



బైకు అదుపు తప్పి యువకుడు మృతి చెందిన సంఘటన కొండపి మండలంలోని నెన్నూరుపాడు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసు చెప్పిన వివరాల ప్రకారం నెన్నూరుపాడు గ్రామానికి చెందిన కొలకలూరి ప్రవీణ్(21) అనే యువకుడు ఆదివారం నాడు రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనం మీద తన ఇంటి వద్ద నుంచి గ్రామంలోని సెంటర్‌కి వెళుతున్నానని చెప్పి వెళ్లాడు. సెంటర్ వెళ్లే క్రమంలో అక్కడ ఉన్న సెల్‌టవర్ వద్దకు వచ్చే సరికి వేగం అదుపు చేయలేక కిందపడటంతో తలకు బలమైన గాయం అయ్యింది. వెంటనే గాయపడిన యువకుడిని వాళ్ల కుటుంబ సభ్యులు మొదట కొండపిలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని వెళ్లి అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని రిమ్స్‌కు తీసుకొని వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం నాడు రాత్రి 10.30 గంటల సమయంలో చనిపోయినట్లు అక్కడ నుంచి స్టేట్మెంట్ వచ్చింది. ఈ మేరకు కొండపి ఎస్ఐ కె రామకృష్ణ సోమవారం నాడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మోటార్ సైకిళ్ల దొంగకు ఆరు నెలలు జైలు

**ప్రజాశక్తి-పంగులూరు**

మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడ్డ ఒక వ్యక్తికి న్యాయమూర్తి ఆరు నెలల జైలు శిక్ష విధించినట్టు రేణింగవరం ఎస్ఐ కేకే తిరుపతిరావు తెలిపారు. సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ప్రకాశం జిల్లా, దర్శి మండలం, పాపిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వర్రా సుబ్బారెడ్డిని గతంలోనే బొల్లాపల్లి టోల్ ప్లాజా దగ్గర అరెస్టు చేశామని చెప్పారు. ఇతను ఏడు మోటారు సైకిళ్లను దొంగిలించినట్లు ఎస్ఐ తిరుపతిరావు తెలిపారు. ఈ దొంగతనాలకు సంబంధించి రేణింగవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయిందని తెలిపారు. ముద్దాయి సుబ్బారెడ్డికి ఆరు నెలల జైలు శిక్ష, వంద రూపాయల జరిమానాలను విధిస్తూ అద్దంకి అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నూతక్కి ప్రియదర్శిని శిక్ష విధించినట్లు తెలిపారు. ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడే విధంగా కృషి చేసిన రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావును, కానిస్టేబుల్ మత్తయ్యను అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ అభినందించినట్లు తిరుపతిరావు తెలిపారు.

## ఓలేరులో మధ్యాహ్న భోజనం పరిశీలన

**ప్రజాశక్తి-భట్టిప్రోలు**

మండలంలోని ఓలేరు వెంకట్రాజు నగర్‌లోని మండల పరిషత్ పాఠశాలలో కొనసాగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సోమవారం ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరిలు తనిఖీ చేశారు. మెనూ వివరాలను పథకం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పనితీరు మరియు రికార్డులు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెరుగు రంగారావు, ఎంపిటిసి సాంబమ్మ, జెఏ బుసా వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కరిముల్లా

## ముస్లిం వెల్ఫేర్ మండల అసోసియేషన్ కమిటీ ఏర్పాటు

**ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్**

ఇంకొల్లు మండల ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోటరీ గంగ భవనంలో సమావేశం జరిగింది. సమావేశంలో ఇంకొల్లు మండల అధ్యక్షులుగా షేక్ రషీద్ (గంగవరం), కార్యదర్శిగా షేక్ సుభాని (ఇంకొల్లు), కోశాధికారిగా హుసేన్‌వలి (కొణికి)ని నియమించారు. సభ్యులుగా పి సుభాని, రషీద్, పి నజీర్, హనీఫ్, షబ్బీర్, సుభానిలను నియమించారు. త్వరలో ముస్లిముల ఆత్మీయ సమావేశం జరుపుతామని, సమస్యలపై కృషి చేస్తామని బాపట్ల జిల్లా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ రషీద్ (దిలీప్) తెలిపారు. కార్యక్రమంలో నవభూమి పత్రిక చైర్మన్ కరీముల్లా, బాపట్ల జిల్లా సీనియర్ న్యాయవాది షేక్ జమృద్‌బాషా, డాక్టర్ ఉస్రాన్, షేక్ ఇబ్రహీం, దగ్గుబాడు మాజీ సర్పంచ్ ముల్లా నూర్ అహ్మద్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్

**ప్రజాశక్తి-ఒంగోలు క్రైం**

స్పందన ఫిర్యాదులను సత్వరం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. సోమవారం స్థానిక ఎస్‌పి కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి తెలిపిన వివరాల మేరకు స్పందనకు 88 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి కె నాగేశ్వరరావు(అడ్మిన్), యస్.వి శ్రీధర్‌రావు(క్రైం), డిఎస్‌పి మరియదాసు, సిఐ రాఘవేంద్ర, స్యాన్‌ల అడ్వకేట్ రామక్రిష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# కుల, మత ఆధిపత్య భావజాలాన్ని అడ్డుకోవాలి

**విశాల సాంస్కృతిక ఉద్యమం దిశగా అడుగులు పడాలి ● ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు పి మంగరాజు**

**ప్రజాశక్తి-రేపల్లె**

దేశంలో కుల, మత ఆధిపత్య భావజాల వ్యాప్తి జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రజాతంత్ర, లౌకిక వాదులపై ఉందని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి మంగరాజు అన్నారు. పోరాటాల పురిటిగడ్డ అయిన బాపట్ల జిల్లా రేపల్లెలోని మైనేని సీతారామయ్య కళ్యాణ మండపంలో ప్రజానాట్యమండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిక్షణా తరగతులు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన సౌహార్ద్ర సందేశాన్ని ఇచ్చారు. మతోన్మాద శక్తులు సాంస్కృతిక రంగాన్ని తమ గుప్పెట్లోకి తీసుకునే ప్రయత్నాలను తీవ్రం చేశాయన్నారు. నూతన ఆర్థిక విధానాల కారణంగా వస్తున్న ప్రజా సమస్యలపై ప్రజా కళలు పోరాడుతున్నాయన్నారు. ప్రజా కళలు వ్యాప్తి చెందకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. దానిలో భాగంగానే అభ్యుదయ సాహిత్యానికి, కళాకారులకు నిలయంగా ఉన్న కళా సంస్థలను నిర్వీర్యం చేసే కుట్రకు బీజేపీ పూనుకున్నదని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజానాట్యమండలి కర్తవ్యం మరింత పెరిగిందనీ, ప్రజా నాట్యమండలి కర్తవ్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు, సమస్యల ఇతివృత్తంగా ప్రజా కళారూపాలను రూపొందించి ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి కృషి మరింత జరగాలని ఆకాంక్షించారు. కళాకారుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. సమకాలీన రాజకీయ అంశాలపై నూతన రచనలు తీసుకువచ్చి విశాల, ప్రత్యామ్నాయ సాంస్కృతిక ఉద్యమానికి అడుగులు పడాలని ఆకాంక్షించారు. 'ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకుడు మంతెన సీతారాం మాట్లాడుతూ దేశవ్యాపితంగా మత విద్వేషాలు, మూఢత్వం వికటాట్టహాసాలు ఇక్కడా





విలేకరుల సమావేశంలో పాల్గొన్న ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి మంగరాజు, అనిల్‌కుమార్, బాధ్యులు మంతెన సీతారాం, శిక్షణ తరగతుల్లో పాటలు పాడుతున్న ప్రజానాట్యమండలి కళాకారులు

వినిపిస్తున్నాయని అన్నారు. భావస్వేచ్ఛపైన, రచయితలు, పాత్రికేయులపైన దేశవ్యాపితంగా వేటసాగుతోంది. విద్యార్థులను, యువతను ముందుకు రానీయకుండా, ప్రశ్నించేతత్వాన్ని అలవరచకుండా మోదీ సర్కారు అడుగడుగునా అడ్డుపడుతోందని విమర్శించారు. దేశంలో సామాజికంగా, రాజకీయంగా చైతన్యవంతమైన మార్పు విద్యార్థులు, యువతతోనే సాధ్యమన్నారు. అటువంటి మార్పు వెంటనే ప్రారంభం కావాలన్నారు. నేటి నుంచి సర్ అనే పదాన్ని వదలివేసి కామ్రేడ్ అని ప్రతి ఒక్కరినీ సంబోధించాలని పిలుపునిచ్చారు. మోదీ పాలనలో యువతకు ఉపాధి కరువైందని విమర్శించారు. నిరుద్యోగుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు చెప్పారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్న హామీని బీజేపీ విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు కట్టబెట్టడమే లక్ష్యంగా మోదీ పాలన సాగుతోందన్నారు. మోదీ సర్కారుపై తిరుగుబాటుకు సమయం ఆసన్నమైందని చెప్పారు. ఈ శిక్షణా తరగతులలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ రానున్న కాలంలో గొప్ప నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

'ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు సాంస్కృతిక రంగం గురించి పట్టించుకోకపోవడం దుర్మార్గపు చర్య అని పేర్కొన్నారు. ప్రభుత్వం గత రెండు రోజులుగా బడ్జెట్ ప్రకటించింది సాంస్కృతిక రంగం గురించి బడ్జెట్ కేటాయించకపోవడం చాలా బాధాకరం. కవులు, కళాకారులపై దాడులు జరుగుతున్నాయని, సాహిత్యం మీద ఆంక్షలు విధించే విధంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. మారుతున్న సామాజిక పరిస్థితులను పరిగణలోకి తీసుకుని వివిధ కళారూపాలు రూపొందించాలన్నారు. సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపడానికి కలలను ఆయుధంగా మలుచుకుని పనిచేయాలన్నారు. సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేసినందుకు సమస్యల ఇతివృత్తంగా ప్రజా కళారూపాలను రూపొందించి ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి మరింత కృషి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి జొన్నలగడ్డ ధర్మరాజు, రమేష్, ఎస్ఎఫ్ఐ విద్యార్థులు, ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ఐ బాబూరావు

## ఇష్టంతో చదవాలి: డాక్టర్ బాబూరావు

**ప్రజాశక్తి-చీరాల**

విద్యార్థుల చదువులను కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని అప్పుడే వారు ఉన్నత భవిష్యత్తు ఆధ్వర్యం వహిస్తారని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఐ బాబురావు అన్నారు. సోమవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈపురిపాలెం బైపాస్ రోడ్డు పక్కన కస్తూరిబా గాంధీ బాలికల కేంద్రీయ విద్యాలయ హాస్టల్ ప్రాంగణంలో విద్యార్థులకు డాక్టర్ బాబురావు ఆధ్వర్యంలో డాక్టర్ షైనీ ప్రియాంక పర్యవేక్షణలో ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి ఆహారం తీసుకుంటూ శరీర శుభ్రతను పాటించాలని తద్వారా రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు అధికంగా ఉన్నాయని విద్యార్థులందరూ అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే నిర్వాహకులకు తెలియజేయాలన్నారు. అనంతరం చర్మ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన పలు జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో చీరాల కృష్ణమూర్తి వలివేటి మురళీకృష్ణ, హాస్టల్ హెచ్ఎం సుజాత, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డైరెక్టర్ పోలుదాసు రామకృష్ణ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



పూసపాడులో ఆమంచికి జ్ఞాపికను అందిస్తున్న సర్పంచ్ దంపతులు

## వైభవంగా జనార్ధనస్వామి కల్యాణం

**ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్:** ఇంకొల్లు మండలం పూసపాడు గ్రామంలోని జనార్ధన స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. కార్యక్రమానికి వైసీపీ పర్చూరు నియోజక వర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామివార్లకు పట్టు వస్త్రాలు అందజేశారు. గ్రామంలో భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు వచ్చారు. సర్పంచ్ పాలూరి రమాదేవి, రాంబాబు దంపతులు ఆమంచి కృష్ణమోహన్‌కు ఘన స్వాగతం పలికారు. జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి రాంబాబు, మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకర్‌రావు, వంశీనాయుడు, రాజేష్, రాజ్‌కమల్, శ్రీను పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రైతు సంఘం పరామర్శ

**ప్రజాశక్తి-మేదరమెట్ల:** మండలంలోని కనకాల వారి పాలెంలో ఆదివారం అప్పుల బాధతో కనగాల శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. సోమవారం కౌలు రైతు సంఘం, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించి, ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్రమంలో ప్రమాద బీమా కింద ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలు వెంటనే ఇప్పించాలని, మరలా వ్యవసాయం సాగించటానికి వ్యవసాయ రుణం ఇవ్వాలని సంఘాలు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి రామారావు, కౌలు రైతు సంఘం రాయిని వినోద్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం ఎం ఆంజనేయులు, వై రవిబాబు, ఎస్ కోటేశ్వరరావు, ఎం రాజారావు పాల్గొన్నారు.



జిల్లా అధికారులకు ఔషధ మొక్కలను పంపిణీ చేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్ - ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



## స్పందనను వినియోగించుకోవాలి: ఆర్‌డిఒ

**ప్రజాశక్తి-రేపల్లె:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి రేపల్లె వేమూరు నియోజకవర్గాల్లోని ప్రజలు సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ జగన్నాథం పార్థసారథి అన్నారు. రేపల్లెలో ఆర్డీవో కార్యాలయంలో స్పందనతో ప్రజా సమస్యలను పరిష్కరించే గ్రీవెన్స్ నిర్వహణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో 7అర్జీలు కొత్తగా వచ్చాయని, వీటిని ఆయా శాఖ అధికారులకు పరిష్కరించేందుకు పంపడం జరిగిందని ఆర్డీవో తెలిపారు. స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు తక్షణమే స్పందించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో పార్థసారథి అధికారులను ఆదేశించారు. రేపల్లె వేమూరు నియోజకవర్గ ప్రజలు స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో కోరారు. ఈ స్పందనలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. అనంతరం డివిజన్ పరిధిలోని వివిధ విభాగాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించి, ప్రజల నుంచి ఫిర్యాదులు అందకుండా, వారి సమస్యలను పరిష్కరిస్తూ, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## 7 నుంచి ఆధార్ కేంద్రాలు: ఎంపిడిఒ

**ప్రజాశక్తి-భట్టిప్రోలు:** భట్టిప్రోలు మండలంలో ఆయా గ్రామాలలో ఈ నెల 7 నుండి 10 తేదీ వరకు ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. భట్టిప్రోలు డిజిటల్ అసిస్టెంట్ శరత్‌బాబు, వెల్లటూరు అసిస్టెంట్ రాకేష్‌లు ఆయా సచివాలయాల్లో పని చేస్తారన్నారు. 7వ తేదీ ఐలవరం, 8 పల్లెకోన, 9 కొనేటిపురం, 10 సూరేపల్లి సచివాలయాల్లో శరత్ బాబు, 7వ తేదీ పెదపులివర్రు, 8 గోరిగపూడి, 9 ఓలేరు, 10 పెదలంక గ్రామ సచివాలయంలో రాకేష్ అందుబాటులో ఉండి నమోదు చేస్తారని తెలిపారు. ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## 'స్పందన'ను క్షేత్ర స్థాయిలో పరిశీలించండి: కలెక్టర్

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

జిల్లాలో స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వెంటనే సంబంధిత అధికారులచే వెంటనే విచారణ చేపట్టాలన్నారు. స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అర్థవంతంగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా గురువారం గ్రామాల్లో పర్యటించాలన్నారు. శనివారం గృహ నిర్మాణా లను లేఔట్స్ వారీగా కేటాయించిన అధికారులు జగనన్న లే ఔట్స్ పరిశీలించాలన్నారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు ముఖ ఆధారిత హాజరు యాప్ ద్వారా నూరు శాతం వేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు కలెక్టర్ మునగ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివజ్యోతి, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్‌రావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, మత్స్య శాఖ జెడి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పౌర సరఫరాల శాఖ డిఎం శ్రీలక్ష్మి, డిఎస్ఓ విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

**ప్రజాశక్తి-చీరాల**



విద్యార్థులను అభినందిస్తున్న హైస్కూల్ హెచ్‌ఎం సాల్మన్

ఈ నెల 7వ తేదీన నెల్లూరులో జరిగిన విద్యార్థి విజ్ఞాన్ మంథన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పేరాల హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా సోమవారం పేరాల హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థులను హెచ్ఎం సాల్మన్, ఇతర ఉపాధ్యాయులు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సాల్మన్ మాట్లాడుతూ వీవీఎం రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న పేరాల హైస్కూల్ 9వ తరగతి చదువుతున్న అచ్చుత సోమనాథ్, దిడ్ల మనోజ్ పాల్గొని హైస్కూల్ పేరును చాటారని అన్నారు. నెల్లూరులో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు చిన్నారులకు పాఠశాల ఉపాధ్యాయుల బృందం అభినందనలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు బి సాల్మన్‌రాజు, గైడ్ ఉపాధ్యాయులు పవని భాను చంద్రమూర్తి, రాజేంద్రప్రసాద్, వై గాంధీ, చంద్ర శేఖర్, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే గడప గడపకూ : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలోని 31వ డివిజన్ పరిధిలోని మామిడిపాలెంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలినేని మాట్లాడుతూ ప్రజలు ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికే తాము ప్రజల వద్దకు వచ్చామని వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, స్థానిక కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి, కమిషనర్ ఎం. వెంకటేశ్వర రావు, ఇంజినీర్ కె మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్** : పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకర్‌బాబు తెలిపారు. ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని పేర్నమిట్ట 43వ డివిజన్ లోని విరాట్ నగర్, గణపతి నగర్‌లో వైసిపి మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్‌బాబు గడపగడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కండే స్వాతి, నూకతోటి మస్తానమ్మ, తేళ్ల చంద్రశేఖర్, వైసిపి నాయకులు కండే రమణ యాదవ్, నూకతోటి ఈశ్వరరావు, కత్తినేని



గడప గడపకూలో ఎమ్మెల్యే బాలినేని



గడప గడపకూలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

శ్రీనివాసరెడ్డి, గాజుల అంజయ్య పాల్గొన్నారు. **వెలిగండ్ల :** ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని గోకులం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ తిరిగి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, వైస్ ఎంపిపి మేరి పుష్పా, నాగూర్ యాదవ్, సర్పంచి సురేష్‌బాబు, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు, సచివాలయ కన్వీనర్ పొల్లా సుబ్రమణ్యం, సింగిల్‌విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ పెరుగు మురళీకృష్ణ, రాష్ట్ర ఆరెకటిక ఛైర్మన్ దాదా లక్ష్మీ, బిసిసెల్ మండల అధ్యక్షుడు ఎలిక రమణయ్య, వైసిపి మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, సైకం వెంకటేశ్వరరెడ్డి, కె.వెంకటరామయ్య, నల్లబోతుల చెన్నక్రిష్ణయ్య, తమ్మినేని శివరామిరెడ్డి, బొబ్బా వెంకటరెడ్డి, నాని పాల్గొన్నారు. **మార్కాపురం రూరల్ :** పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కోలభీమునిపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు జగనన్న పక్కాగహాలు మంజూరు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఎపిఒ బి.జీవరత్నం, జెడ్‌పిటిసి నారు బాపన్‌రెడ్డి, ఎంపిపి పోరెడ్డి అరుణ, ఎంపిడిఒ తోట చందన, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దంతపరీక్షలు

**సంతనూతలపాడు రూరల్:** విద్యార్థుల్లో ఫ్లోరిసిస్ వ్యాధి లక్షణాలను గుర్తించాలని గుర్తించకపోతే దుష్ప రిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని జిల్లా ఫ్లోరోసిస్ వ్యాధి నిర్ధారణ అధికరి డాక్టర్ ఎం. అనిల్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని మద్దులూరు , పి. తక్కెళ్లపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఫోరోసిస్ పరీక్షలు సోమవారం నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు సురక్షితమైన నీటిని తాగాలని అన్నారు. బోరింగ్, బావుల నీళ్ల తాగడం వల్ల ఫ్లోరోసిస్ వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. తాగునీరు మరియు పారిశుధ్య శాఖ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 261 ప్రాంతాల్లో ఫ్లోరైడ్ ప్రమాదం ఉందన్నారు. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న వారి సంఖ్య మన రాష్ట్రంలో తక్కువే నని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఇఒ మోహన్ రావు, పిహెచ్‌ఎన్ అరుణ్ కుమారి, సచివాలయ సిహెచ్‌ఒలు, ఆరోగ్య మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్న బిజెపి

### ఎల్‌ఐసి కార్యాలయం వద్ద కాంగ్రెస్ నిరసన

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేసి కార్పొరేట్లకు కొమ్ముకాస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఈదా సుధాకర్ రెడ్డి విమర్శించారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ అలిండియా కాంగ్రెస్ కమిటీ, పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు ఎల్‌ఐసి ప్రధాన కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ పేద, మధ్యతరగతి ప్రజలు పొందుపుగా దాచుకున్న డబ్బులను అడ్డదారిలో ఎల్‌ఐసి, ఎస్‌బిఐ, ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా అదానీ కంపెనీలలో భారీ పెత్తున పెట్టుబడులు పెట్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో




నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాష్ట్ర ఎస్‌సి సెల్ కో చైర్మన్ ఉద్దండి మల్లికార్జున రావు, పిసిసి సభ్యులు ఎస్‌కె.రసూల్, కొప్పోలు సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు డి. ఆదినారాయణరెడ్డి ,సుదర్శి రవి , మండల అధ్యక్షుడు తెలగాలపూడి బుజ్జి ,జిల్లా ఐఎన్‌టియుసి చైర్మన్ ఉంగరాల శ్రీను, డిసిసి ఉపాధ్యక్షుడు స్వర్ణ కష్ణయ్య ఒంగోలు అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు గిద్యోను ,జిల్లా నాయకుడు రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబద్ధాలు కాదు.. వాస్తవాలు మాట్లాడాలి

### ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

**ప్రజాశక్తి- కొత్తపట్నం**

బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి నిర్మాణ పనులపై టిడిపి నాయకులు ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారని, అబద్ధాలు మాని వాస్తవాలు మాట్లాడాలని మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఒంగోలు- కొత్తపట్నం రహదారిలో బకింగ్ హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ టిడిపి హయాంలో 2015 నుంచి 2019 వరకూ బ్రిడ్జి నిర్మాణ పనులు 40 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. అందుకుగానూ రూ.8.14 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అయితే 80 శాతం పనులు టిడిపి ప్రభుత్వ హయాంలో పూర్తి చేసినట్లు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అసత్య ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. నిజాలు మాట్లాడే అలవాటు వారికి లేదన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన మూడున్నర సంవత్సరాలలో రూ.9.20 కోట్లు ఖర్చు చేసి 60 శాతం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. కాంట్రాక్టర్‌గా కావాల్సిన మెటీరియల్‌ను చీమకుర్తి నుంచి తానే ఇప్పించానని ఈ సందర్భంగా



బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

బాలినేని గుర్తు చేశారు. కాంట్రాక్టర్ వల్ల పనుల నిర్మాణంలో ఆలస్యం అయితే తమపై నిందలు వేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం బ్రిడ్జికి సంబంధించి నిధులను పూర్తిగా రద్దు చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చులు బరాయిస్తున్నట్లు ఆయనతెలిపారు. అండ్‌బి ఎస్‌ఇ కె.జయరత్నం మాట్లాడుతూ ఆగస్టు 31, 2016న అగ్రిమెంట్ చేసినట్లు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం 2018 నాటికి పూర్తి చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌దేనని తెలిపారు. అయితే డిజైన్ మార్పు కారణంగా కాంట్రాక్టర్ పనులు ఆలస్యం చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఎన్‌సిఆర్‌ఎంపి నిధులను రద్దు చేసినట్లు తెలిపారు. ఈ బ్రిడ్జికి రూ.14 కోట్ల రూపాయలతో అగ్రిమెంట్ చేసినట్లు తెలిపారు. డిజైన్ మార్పు కారణంగా అదనంగా రూ.6 కోట్లు కలిపి ఈ బ్రిడ్జికి రూ. 20.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 2019 తర్వాత రూ. 9.50 కోట్ల రూపాయలు బిల్లులు పెండింగ్ ఉండగా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి కాంట్రాక్టర్‌ను ఆర్థికంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. అప్పటి నుంచి పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. జిఎస్‌బి(గ్రాండ్ లెవెల్ సబ్ బేస్) చేశామని దీనిపై వెట్ మిక్స్ వేసి 15 రోజుల్లో బ్రిడ్జిపై రాకపోకలు పునరుద్ధరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, కొత్తపట్నం ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు ఆళ్ల రవీంద్రారెడ్డి, జడ్‌పిటిసి సైకం శారద, సర్పంచులు, ఎంపిటిసిలు, తహశీల్దారు బివి.రమణారావు, ఎంపిడిఒ సుజాత పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న డాక్టర్ హరిబాబు

## స్టడీ మెటీరియల్ అందజేత

**ప్రజాశక్తి -శింగరాయకొండ**

శింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేశారు. ప్రముఖ వైద్యులు జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ బి.హరిబాబు ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. హరిబాబు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ బాగా ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు, విశ్రాంత ఎంఇఒ కోటపాటి నారాయణ, పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు దుంపా భారతి తదితరులు పాల్గొన్నారు. **సిఎస్.పురం :** మండల పరిధిలోని శీలంవారిపల్లి, నల్లమడుగుల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.5వేల విలువైన యుటిఎఫ్ ఎస్‌ఎస్‌సి మోడల్ పేపర్స్, పరీక్ష సామగ్రి సోమవారం అందజేశారు. నల్లమడుగుల ఉన్నత పాఠశాలలో 2011-12 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థిని పాలుగుళ్ల లక్ష్మి తమ తండ్రి పాలుగుళ్ల వెంకటేశ్వరరెడ్డి ఆర్థిక సహకారంతో విద్యార్థులు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు.

## ముస్సోరిలో శిక్షణకు జేసీ

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**



జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ ముస్సోరిలో జరగనున్న మూడు రోజుల శిక్షణకు హాజరయ్యారు. ముస్సోరి లాల్ బహుదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ విపత్తు నిర్వహణ అంశంపై మూడు రోజుల శిక్షణ జరగనుంది. శిక్షణ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా 25 మంది ఐఎఎస్ అధికారులను ఎంపిక చేశారు. వారిలో ప్రకాశం జిల్లా సంయుక్త కలెక్టర్ కూడా ఉండటం గమనార్హం

## న్యాయ నిర్ణేతలకు సన్మానం

**పొదిలి :** హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో క్యోషి డాక్టర్ రవి మరియు ఫౌండర్ షిహాన్ ఎన్.లక్ష్మీ ఆధ్వర్యంలో 3వ నేషనల్ కరాటే మరియు కుంగ్‌ఫు అల్ స్టైల్ చాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 5న నిర్వహించారు. ఈ పోటీల్లో పొదిలి పట్టణానికి చెందిన కరాటే మాస్టర్లు వడ్డే కళ్యాణ్ సాయి, వేముల లీల మణికంఠ రెఫరీలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు ఉత్తమ న్యాయ నిర్ణేతులుగా ఎంపికయ్యారు. అందులో భాగంగా ప్రముఖ సినీ నటులు సుమన్, రవి, లక్ష్మీ ఈ పోటీలకు రెఫరీలుగా వ్యవహరించిన కళ్యాణ్ సాయి, మణికంఠకు మెమోంటోలు అందజేసి శాలువాలతో సన్మానించారు

## స్థల దాతకు సన్మానం

**శింగరాయకొండ :** మానవత స్వచ్ఛంద సంస్థకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ బి. హరిబాబు తెలిపారు. మానవతా స్వచ్ఛంద సంస్థకు బాలాజీ నగర్‌లో ఉచితంగా స్థలం ఇచ్చిన దాత శింగరాయకొండ గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు గంజి సుబ్బారావును స్థానిక ప్రగతి నర్సింగ్ హోంలో మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్స్‌ను డాక్టర్ బి. హరిబాబుకు దాత సుబ్బారావు అందజేశారు. స్థలదాత గంజి సుబ్బారావు రూము నిర్మాణానికి తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు జెట్టి సూర్య ,చంద్రశేఖర్ రెడ్డి, కోటపాటి నారాయణ, ఎం.నరసింహారావు, డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, రేణుమాల అక్కయ్య ,ఎస్.ఈశ్వరయ్య, నాగార్జున, శింగరాయకొండ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పడిదపు రవికుమార్ పాల్గొన్నారు.



నూతన కమిటీ ఇదే

## సిఐటియు నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి-సిఎస్.పురం**

సిఐటియు మండల మహాసభ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా సిహెచ్.రఫియా, బి.యేసురత్నం, ఉపాధ్యక్షులుగా జి.నారాయణమ్మ, ఎం.పుల్లయ్య, ఎస్.నాగమ్మ, సహాయ కార్యదర్శులుగా డి.తిరుపతయ్య, ఎస్కె.నజీర్, బి.జాకబ్, ట్రెజరర్‌గా ఎస్.తిరుపతిరెడ్డి, సభ్యులుగా కె.పెద్దక్క, ఎస్కె.రఫీ, ఐ.రామలింగయ్య, ఎస్.తిరుమలమ్మ, సిహెచ్ రోశమ్మ, యోహాను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.రమేష్, ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పంటలు పరిశీలన

**ప్రజాశక్తి-మద్దిపాడు**

మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి, లింగంగుంట గ్రామాల్లో ఈ క్రాప్ నమోదు చేసిన పంటలను ఎఒ కె. రమేష్ సోమవారం పరిశీలించారు. పెదకొత్తపల్లి, లింగంగుంట గ్రామాలలో శనగ పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ శేషరావు, రైతులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

**ప్రజాశక్తి-దర్శి**

రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర విజయవంతమైన నేపథ్యంలో తాళ్లూరులో కాంగ్రెస్‌పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కొండారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నా పుల్లారెడ్డి, కరిముల్లా, చిన్నకోటయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లంచ్ బాక్స్‌లు పంపిణీ

**మార్కాపురం :** మార్కాపురంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గత నెల 28న రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆసమయంలో పెద్దారవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు కోలాటం ప్రదర్శించారు. ఈ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం కమిటీ వాసవీ క్లబ్ సౌజన్యంతో లంచ్ బాక్సులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షులు సముద్రాల రమేష్, కార్యదర్శి గార్లపాటి రామకష్ణ, రీజనల్ చైర్ పర్సన్ సూరే సురేంద్ర, ట్రైనింగ్ ఇన్‌చార్జి పువ్వాడ రవిశంకర్, సీనియర్ సభ్యులు దోగిపర్తి బాబు పాల్గొన్నారు.



బంగారు పతకం సాధించిన ఆరాధ్య

## శ్రీ చైతన్య విద్యార్థికి బంగారు పతకం

**ప్రజాశక్తి-టంగుటూరు**

చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 5న నిర్వహించిన చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో తుల్లిబిల్లి ఆరాధ్య ప్రతిభ చూపి బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వివి రమణ, వెంకాయమ్మ పాఠశాలలో మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ఆరాధ్య పెద్ద వయసు విద్యార్థులతో తలపడి అత్యుత్తమ క్రీడా ప్రదర్శనతో బంగారు పతకం సాధించడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఆరాధ్యకు పలువురు అభినందనలు తెలిపారు.

# నిబంధనలకు పాతర..!

**- నాసిరకంగా సిసి రోడ్డు నిర్మాణం**

**- పట్టించుకోని అధికారులు**

**ప్రజాశక్తి-టంగుటూరు**

గత ఏడాది డిసెంబర్ 28న టంగుటూరు పంచాయతీ పరిధిలోని పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీలో అసంపూర్తిగా ఉన్న సిమెంట్ రోడ్డు నిర్మాణానికి వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు శంకుస్థాపన చేశారు. గత జనవరి చివరి నాటికి సిమెంట్ రోడ్డు నిర్మాణం కూడా పూర్తయింది. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించలేదు. నిబంధనల ప్రకారం సిమెంట్ రోడ్డు వేయాలంటే గ్రావెల్ తో ఉన్న



నాసిరకంగా నిర్మించిన సిసి రోడ్డు ఇదే...

రోడ్డును శుభ్రపరిచి రోడ్డు పరిధిని బట్టి 12 ఎంఎం తో కలిపిన స్టోన్ డస్ట్ ను గ్రావెల్ రోడ్డుపై పరిచి తడపాలి. తడిసిన స్టోన్ డస్ట్ పై రోలింగ్ తిప్పి డస్ట్ అంతా గట్టిగా అయ్యేలా చేయాలి. అనంతరం 7 అంగుళాల ఎత్తు,12 సెంటీమీటర్ల మందంతో సెంట్రింగ్ బిగించి సిమెంట్, ఇసుక, కంకర మిశ్రమాన్ని సమపాళ్లలో కలిపి రోడ్డు వేయాలి. తర్వాత క్యూరింగ్ చేయాలి. రోడ్డు నిర్మాణంలో నిబంధనలు ఏ ఒక్కటి కూడా అమలు చేసిన దాఖలాలు లేవు. రోడ్డు మధ్యలోని కల్వర్టు నిర్మాణంలో కూడా నిబంధనలకు తిలోదకాలిచ్చి తూతూ మంత్రంగా నిర్మించినట్లు ఆరోపణలున్నాయి. రోడ్డు మార్జిన్‌లో మట్టి పోయకుండా వదిలివేయడంతో మార్జిన్ అంతా గుంటలు, మిట్టలతో ప్రమాదాలకు నెలవుగా మారింది. పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణంలో నాణ్యతతో పాటు కొలతలను పరిశీలించి అవక తవలకు పాల్పడిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు

**ఆమ్‌ఆద్మీ రాష్ట్ర మహిళా కన్వీనర్ శీతల్ మదాన**

**ప్రజాశక్తి-మార్కాపురం రూరల్**



మాట్లాడుతున్న శీతల్ మదాన

దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రరాష్ట్రంలోనే మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగ ుతున్నాయని ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర మహిళా కన్వీనర్ శీతల్ మదాన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఆమ్‌ఆద్మీ పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా మహిళలపై దాడులు జరుగుతున్నా వాటిని కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలం అయ్యిందని విమర్శించారు. ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా శక్తి బలోపేతంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా కమిటీలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. మహిళలను చైతన్య పరిచే దిశగా ముందుకెళు ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వి.సుదర్శన్, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి కంచర్ల సరస్వతి, రాష్ట్ర మహిళా నాయకురాలు శిరీష, జిల్లా మహిళా కార్యదర్శి గుండా శ్రీలక్ష్మి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు మెరుగైన వైద్యం : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-పొదిలి**



సంచార పశువైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పశువులకు వైద్యులు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. గ్రామీణ సంచార పశు వైద్యశాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువుల పెంపకం రైతులకు అదనపు ఉపాధిగా ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర సమస్యలతో ఆటు పోట్లు పడుతున్న వ్యవసాయాన్ని ఆదుకునేందుకు పశుపోషణకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు గ్రామీణ పశువుల సంరక్షణతో రైతులకు భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపిపి కొవెలకుంట్ల నరసింహారావు, మాజీ జడ్‌పిటిసి సాయి రాజేశ్వరరావు, జిల్లా ఆహార సలహా సంఘం సభ్యులు కొండ్రగుంట సుబ్బారావు, నగర పంచాయతీ సచివాలయ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, మాజీ కన్వీనర్ జి.శ్రీను, నగర పంచాయతీ వైసిపి అధ్యక్షురాలు నూర్జాహాన్ బేగం, పులగొర్ల శ్రీనివాసరావు, మల్లాపురం చిన్న నరసింహాలు, మార్కాపురం పశుసంవర్ధక శాఖ డిడి వెంకట సుబ్బయ్య, ఉన్నగురవాయ పాలెం, కొనకనమిట్ల, గొట్లగట్లు, పెదారికట్ల పశువైద్యులు మణిశేఖర్, అమూల్య, రాజ్యలక్ష్మి, శ్రీకాంత రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు మణికంఠ

**ప్రజాశక్తి-మార్కాపురం**

ట్రైక్లాన్ అండర్-14లో జాతీయ స్థాయి పోటీలకు మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి బత్తుల మణికంఠ ఎంపికయ్యాడు. 60 మీటర్ల రన్నింగ్.... బ్రాడ్ జంప్, 600 మీటర్ల పరుగు పందెంలో అండర్-14లో జాతీయ స్థాయిలో ఈ నెల 10, 11వ తేదీల్లో బీహార్ రాజధాని పాట్నాలో జరగనున్నాయి. జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మణికంఠ ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన బత్తుల మణికంఠను సోమవారం అభినందిం చారు. ఈ కార్యక్రమంలతో వ్యాయామ ఉపాధ్యాయుడు కె.సోమశేఖర్‌రెడ్డి, టి. వెంకటేశ్వర్లు, ఇన్‌ఛార్జి ఎన్.వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, పిన్నిక ప్రసాద్, సమీఉల్లా పాల్గొన్నారు.



జాతీయ స్థాయికి ఎంపికైన మణికంఠ

## పిఇటికి అభినందనలు

**మార్కాపురం :** మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పిఇటిగా పనిచేస్తున్న డోలా శ్యామలాదేవి అథ్లెటిక్స్ పోటీల్లో రాణిస్తున్నారు. ఐదవ ఆల్ ఇండియా మాస్టర్ గేమ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ -2023 పోటీలు హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియంలో ఈ నెల 2, 3, 4తేదీల్లో నిర్వహించారు. 100 మీటర్ల హర్డల్స్, 400 మీటర్ల హర్డల్స్, ట్రిపుల్ జంప్, 400 మీటర్ల రిలే పోటీల్లో శ్యామల పాల్గొని మొదటి స్థానంలో నిలిచారు. కబడ్డీ విన్నర్‌గా కూడా నిలిచింది. 100 మీటర్ల రిలే పోటీల్లో రెండవ స్థానంలో నిలిచారు. త్వరలో దక్షిణ కొరియాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మాస్టర్ గేమ్స్‌లో శ్యామలాదేవి పాల్గొనున్నంది క్రీడల్లో రాణిస్తున్న శ్యామలాదేవిని ప్రముఖులు అభినందించారు.

## వైసిపి పాలనలో ఉపాధి కరువు : టిడిపి

**ప్రజాశక్తి - యర్రగొండపాలెం**

చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యమని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. యర్రగొండపాలెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌జిఒ కాలనీ, ఇజ్రాయేలు పేటలో ఇంటింటికీ వెళ్లి వైసిపి పాలనలో భారాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వైసిపి మూడున్నరేళ్ల పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు నిత్యావసర ధరలను అమాంతంగా పెంచి పేదల నడ్డి విరిచారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యూసుఫ్, మంత్రు నాయక్, పయ్యావుల ప్రసాద్, కంచర్ల సత్యానారాయణ గౌడ్, కామేపల్లి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్‌వలి, కొత్తమాసు సుబ్రమణ్యం, చిట్యాల వెంగళ రెడ్డి, షేక్ జిలాని, షేక్ చిన్న వలి, అడుసుమల్లి రామచంద్ర రావు, కొత్త బాస్కర్, తోట మహేష్ నాయుడు , షేక్ ఇస్మాయిల్, మలిపెద్ది రామకష్ణ, దొంతా వెంకటరావు గౌడ్, కిషోర్ సింగ్, చెవుల అంజయ్య, కిషోర్, కె జిన్నా, చేదూరి లక్ష్మయ్య, కిషోర్, మల్లికార్జున, కిష్టయ్య, వెంకట కోటయ్య, రమణమ్మ పాల్గొన్నారు.

## సిఎం కప్ జిల్లా జట్టుకు 'శశిధరరెడ్డి'

**మార్కాపురం :** మార్కాపురం పట్టణానికి చెందిన కెవి.శశిధరరెడ్డి ఫుట్‌బాల్ క్రీడల్లో రాణిస్తున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఇటీవల తిరుపతిలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ అండర్-19 విభాగంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఫిబ్రవరి 4న ఒంగోలులో నిర్వహించిన ఎపి సిఎం కప్ జిల్లా ఫుట్‌బాల్ జట్టు ఎంపికలో కూడా తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కెవి.శశిధరరెడ్డిని ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, శ్రీసాధన జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్‌రెడ్డి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునగాల చంద్రశేఖరరెడ్డి అభినందించారు.

# పథకాలను వినియోగించుకోవాలి

**వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్**

**ప్రజాశక్తి-చీరాల**

రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని చీరాల నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 9వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకొని జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అనంతరం వార్డులో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, వైస్



9వ వార్డులో పర్యటిస్తున్న ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

చైర్మన్ బొనిగల జైసన్ బాబు, మునిసిపల్ కమిషనర్ ఐసయ్య, 9వ వార్డు కౌన్సిలర్ మల్లెల లలిత, మల్లెల రాజశేఖర్, వార్డు నాయ గొర్రెముచ్చు సోనీ, డేటా విజయ్, డేటా రవి, డేటా జోసఫ్, గొర్రెముచ్చు విజయ్, జోతుల అశోక్, కాగితాల ఉదయ్, మల్లెల రత్న రాజు, కౌన్సిలర్లు స్వాతి, చుక్కా నాగలక్ష్మి, మించాలా సాంబశివరావు, కలవకూరి యానదిరావు, చీమకుర్తి బలకృష్ణ, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, ఎబినేజర్, తోకల అనిల్, కోలా శివ, మహిమూద్, సల్లూరి అనిల్, కట్ట చంద్ర, మల్లీ రామకృష్ణ, కాగితాల ప్రకాష్, డొక్కా ప్రవీణ్, వాసిమల్ల బ్రదర్స్, యాతం క్రాంతి, యాతం మేరీ బాబు, గోలి గంగాధర్, జంగా ప్రేమ్ కుమార్, తేళ్ల రాంబాబు, షేక్ మస్తాన్, గడ్డం శ్రీను, చావలి వాసు, కట్ట గంగయ్య, జమ్మి ప్రసాద్ రెడ్డి, పులి హరికృష్ణ, పసుపులేటి కోటయ్య, కత్తుల దుర్గారావు, పలువురు పాల్గొన్నారు.

**ఏల్చూరులో నిధుల గోల్‌మాల్‌పై..**

## ఎంపీటీసీ గ్రూపుపై సర్పంచి గ్రూపు ఆరోపణ

**ప్రజాశక్తి-సంతమాగులూరు**

మండలంలోని ఏల్చూరు గ్రామంలో వైసీపీలోని, రెండు వర్గాలు అయిన ఎంపీటీసీ ఓరుగంటి కోటిరెడ్డి వర్గం, సర్పంచి మందా సూరిబాబు, గాలెయ్య వర్గాల మధ్య ఒకరిపై ఒకరు నిధులు గోల్ మాల్‌పై అభియోగాలను తెలుపుతూ విలేకరుల సమావేశంలో ఆరోపిస్తు న్నారు. వివరాల్లోకి వెళితే.. గత శనివారం ఎంపీటీసీ ఓరుగంటి కోటిరెడ్డి తన నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి, 2021వ సంవత్సరం నుంచి 2023 జనవరి వరకు, సర్పంచి మందా సూరిబాబు, గాలెయ్య వర్గం గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండానే 36 లక్షల రూపాయల ను దోచు కున్నారని ఆధారాలతో పత్రిక సమావేశంలో వివరించారు. అందుకు ప్రత్యేకం గా సోమవారం నాడు సర్పంచి వర్గం పంచాయ తీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు. గ్రామంలో తాము చేసిన అన్ని పనులు బిల్లులతో సహా, ఫోటోలతో సహా ఉన్నాయన్నారు. దీనికి



మాట్లాడుతున్న సర్పంచి గ్రూపు నాయకులు

ఎంపీటీసీ కోటిరెడ్డి ఆరోపణలకు అధికారుల సమక్షంలో బహిరంగ చర్చకు తాము సిద్ధమని ప్రకటించారు. ఎంపీటీసీగా ఉన్న కోటిరెడ్డి ఒక కోటి 25 లక్షల రూపాయలు నిధులకు దొంగ బిల్లులు పెట్టి, ఎటువంటి పనులు చేయకుండా అప్పటి అధికారులతో కుమ్మక్కై గ్రామ నిధులను స్వాహా చేశారని పలు ఆధారాలతో సమర్పించా రు. 14 వేల జనాభా కలిగిన ఏల్చూరు గ్రామంలో అధికార వైసిపి పార్టీలో రెండు వర్గాలుగా ఏర్పడి దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా, వీరి వ్యవహారశైలి ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. వైసిపి గ్రామ నాయకుడు ఇప్పల ముసలారెడ్డి, గ్రామ వార్డు మెంబర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు భూమిని సర్వే చేసిన అధికారులు

**భూమిని స్వాధీనం చేసుకున్న పంచాయతీ అధికారులు**

**ప్రజాశక్తి-పర్చూరు**

పర్చూరు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో సంవత్సరాలు తరబడి ఇతరుల ఆధీనంలో ఉన్న చెరువు భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సర్వే నెంబరు 107లో 8.84 యకరాలు ఎన్నో ఏళ్ళుగా గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు సాగు చేసుకుంటున్నారు. దీనిపై స్థానికులు హైకోర్టులో దావా వేశారు. అనేక సార్లు ఆక్రమణలకు సంబంధించిన వ్యాజ్యాలపై హైకోర్టు విచారణ చేసింది. చెరువు భూమిగా గుర్తిస్తే చట్ట పరమైన విధానాలు పాటిస్తూ స్వాధీనం చేసుకోవాలని హైకోర్టు లోగడ ఆదేశించింది. దీనిపై రెవెన్యూ అధికారులు 2018 ఆగస్టులో నోటీసులు జారీ చేశారు. దీనిపై సాగుచేసుకునే వారు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. పంచాయతీకి సంబంధించిన భూమికి రెవెన్యూ అధికారులు ఇవ్వటం చెల్లదని వాదించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు 2022 సెప్టెంబరు 28న తీర్పు చెబుతూ రెవెన్యూ అధికారులు జారీ చేసిన నోటీసులు చెల్లవని స్పష్టం చేసింది. పంచాయతీకి సంబంధించిన భూమి ఇ అయినందున తగు చర్యలు వీలైనంత త్వరగా తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఎంపిడిఓ జి లక్ష్మీదేవి, ఇఓఆర్‌డి సుధాకర్‌రావుల పర్యవేక్షణలో సర్వే అధికారులు సర్వే చేసి హద్దులు నిర్వహించారు. భూమిని పంచాయతీ తరపున కార్యదర్శి మార్టిన్ లూథర్ స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ చెంచు ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.




ప్రతిభా పరీక్షలో ఉత్తీర్ణతి సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

## ప్రతిభా పరీక్షల ఫలితాలు

**ప్రజాశక్తి-నగరం**

స్థానిక వెలగపూడి రామకృష్ణ కళాశాలలో గత వారం నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల ప్రతిభా పరీక్షల ఫలితాలను సోమవారం కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి విడుదల చేశారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. మొదటి బహుమతి అల్ కమర్ ఉన్నత పాఠాశాల నిజాంపట్నం విద్యార్థి శశివర్ధన్‌కు రూ.5,000 ప్రథమ బహుమతి, భాష్యం స్కూల్ రేపల్లె విద్యార్దిని సాత్విక రూ.3,000 ద్వితీయ బహుమతి, వివేకనంద విద్యా విహార్ రేపల్లె విద్యార్దిని ధాత్రిప్రియలకు రూ.2,000 తృతీయ బహుమతులను విశిష్ట అతిథిగా పాల్గొన్న డాక్టర్ రమాదేవి చేతుల మీదుగా అందజేశారు. 50 మందికి రూ.500 చొప్పున అందజేశారు. ఇటువంటి పోటీ పరీక్షలు నిర్వహించటం వల్ల విద్యార్థుల్లోని ప్రతిభా పాటవాలు, పోటీ ప్రపంచంలో ఎలా నెగ్గుకు రావాలో అలవరచుకోవచ్చని ఆమె అన్నారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు కళాశాలలో ఉచిత విద్యను అందించనున్నట్టు కరస్పాండెంట్ బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కే సురేష్‌బాబు, పి నాగరాజు, వైపి కామేష్, సిహెచ్ నాగరాజు, సూపరింటెండెంట్ బి ప్రకాష్ బాబు, తెలుగు శాఖాధిపతి డాక్టర్ జిగురుపాటి మస్తాన్‌రావు, కే లక్ష్మీ బాలాజీ పరిపాలనాధికారి మాగంటి సుధాకర్ రావు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. మరియు 23 మంది విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేద వృద్ధురాలి అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**ప్రజాశక్తి-బాపట్ల రూరల్:** బాపట్ల పట్టణం 3వ వార్డుకు చెందిన మంగ ఝాన్సీ అనే వృద్ధురాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ ఆర్థిక స్తోమత లేక వైద్యశాలలో చికిత్స అందించే సామర్థ్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతూ మృతిచెందింది. మట్టి ఖర్చులు చేయడానికి కూడా ఆర్థిక స్తోమత లేకపోవడం తో చుట్టుపక్కల వారు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులను సంప్రదించారు. దీంతో మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్గనైజేషన్ సభ్యులందరి నిర్ణయం మేరకు రూ.5 వేల సహాయం అందజేశారు. పేదరికంలో ఉండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారికి సహాయం చేసేందుకు ఆర్గనైజేషన్ ఎప్పుడూ ముందు ఉంటుందని అధ్యక్షులు బండ్రెడ్డి గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షేక్ సుభాని, జంగం దాసు, ట్రెజరర్ సువర్ణ రాజు, యసం రాజా రమేష్ ఉన్నారు.

## లంపీస్కిన్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలి

**ప్రజాశక్తి-నిజాంపట్నం**

ఆవులకు చర్మంపై అనుమానాస్పద మచ్చలు, బొబ్బలు వస్తే వెంటనే పశు వైద్యులను సంప్రదించాలని నిజాంపట్నం మండలం కూచినపూడి పశు వైద్యురాలు హేమప్రియ తెలిపారు. సోమవారం గ్రామాలలో పర్యటించి పశువుల రైతులకు అవగాహన కలిగించారు. ఆవులలో కనిపిస్తున్న ప్రాణాంతక ఎల్ఎస్‌డి (లంపి స్కిన్ డిసీజ్) పట్ల అవగాహన పెంచు కోవాలన్నారు. వ్యాధి లక్షణాలు ముందుగా గుర్తించి చికిత్స అందిస్తే ఎలాంటి ఇబ్బందీ ఉండదన్నారు. వ్యాధి సోకిన ఆవులు రెండు రోజుల ముందు నుంచే మేత తీసుకోకపోవడం, జ్వరం రావడం, కాళ్ళు,



డాక్టర్ హేమప్రియ

మెడ వాపులు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఇప్పటివరకు ముందస్తుగా గుర్తించిన సుమారు 50 ఆవులకు చికిత్స చేశామన్నారు. మరోవైపు పశు విజ్ఞానబడి కార్యక్రమం ద్వారా పశు వైద్యశాల పరిధిలోని అన్ని గ్రామాల్లో పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించా రు. పాల ఉత్పత్తి పెంచడం, పశువులకు ఏ సమయాల్లో ఎలాంటి మేత ఇవ్వాలి, దూడల పెరుగుదల వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నామని పేర్కొన్నారు. పశువులకు ఎలాంటి వ్యాధి లక్షణాలు వచ్చిన వెంటనే పశు వైద్యులను సంప్రదించాలని సూచించారు.



మాట్లాడుతున్న గుంటుపల్లి నాగేశ్వరరావు

## టిడిపితోనే నాయీ బ్రాహ్మణులకు గుర్తింపు

**గుంటుపల్లి నాగేశ్వరరావు**

**ప్రజాశక్తి-రేపల్లె**

స్వాతంత్ర్యం అనంతరం నాయీబ్రాహ్మణులను గుర్తించింది తెలుగుదేశమేనని నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ మాజీ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా రేపల్లె వచ్చిన ఆయన నాయీబ్రాహ్మణ సాధికార కమిటీ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. టీడీపీ అధికారంలో వుండగా లక్ష రూపాయల సబ్సిడీ రుణాలు, ఆదరణ పనిముట్లు ఇచ్చి ఆదుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఆ పథకాలన్నీ రద్దు చేసి కేవలం కొద్దిమందికే చేయూత ద్వారా పదివేలిచ్చి నాయీబ్రాహ్మణలను ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పుకుంటున్నదన్నారు. గత ప్రభుత్వం చివరిలో చెల్లించిన ఆదరణ లబ్ధిదారుల మ్యాచింగ్ పైకం స్వాహా చేశారని అన్నారు. రేపల్లెలో అనగాని సత్యప్రసాద్‌ను బలపర్చాలని, తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలన్నారు. సమావేశానికి కొడాలి సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సవిత సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి రామకోటి, బాపట్ల జిల్లా నాయీబ్రాహ్మణ సాధికార కమిటీ కన్వీనర్ తంగెళ్లమూడి సాయిబాబు, తెనాలి టౌన్ నాయీబ్రాహ్మణ కమిటీ అధ్యక్షుడు చందర్లపాటి వెంకటేశ్వర్లు (నాని), వల్లూరి వీరబ్రహ్మం, ఐనంపూడి శివలింగప్రసాద్, భట్టిప్రోలు అమరనాథ్, కొండూరి అంకమ్మరావు, జిల్లా గౌడ సాధికార కమిటీ కన్వీనర్ చెన్ను నాగమల్లేశ్వరరావు, పద్మశాలి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు తాడిపర్తి మల్లికార్జునరావు, పిరాట్లంక శ్రీను, తంగెళ్లమూడి పూర్ణ, మంత్రిపాలెం సాంబశివరావు, టి చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు: ఏవో

**ప్రజాశక్తి-రేపల్లె**

మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రబీ సీజన్‌కు సంబంధించిన పంటలకు ఎరువులు, పురుగు మందు లను రైతులకు అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా ఈ నెలాఖరు వరకు ఎటువంటి కొరత లేకుండా పుష్కలంగా ఎరువులు పురుగు మందులు అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రబీలో వేసిన పంటలను ఈ పంట నమోదు, ఈకేవైసీ, ఆర్బికే కేంద్రాల్లో ఉన్న విలేజ్ అసిస్టెంట్‌ల వద్ద నమోదు చేయించుకోవాలని కోరారు.



అందుబాటులో ఉన్న ఎరువులు

## దుర్భాషలాడినవారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాశక్తి-వేటపాలెం**

మాల మాదిగలను అసభ్యకరంగా దూషిస్తూ అవమానపరిచిన ఒంగోలుకు చెందిన భార్యాభర్తలు ఏఆర్ కానిస్టేబుల్ పల్లెపాటి అర్జున్, చిన్నదేవరంపాడు పంచాయతీ కార్యదర్శి కోకిలగడ్డ బేబీరాణి లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ సోమవారం ఉదయం గుడిమోటి అశోక్‌కుమార్ అనే జిరాక్స్ మిషన్ మెకానిక్ వేటపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వ ఉద్యోగులుగా విధులలో ఉండి ఎస్సీ సామాజిక వర్గాలను పరుష పదజాలంతో దూషించినట్లు అశోక్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పల్లెపాటి అర్జున్ ఇటీవల ఒక దివ్యాంగురాలిని మోసం చేసిన విషయమై ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కావడంతో జిల్లా ఎస్పీ అర్జున్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని వివరించారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: కుందురు

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

రాబోయే 2024లో గెలుపే లక్ష్యంగా గృహ సారథులు, వాలంటీర్లు పార్టీ గెలుపు కోసం కృషి చేయాల్సిన అవసరం ఎం తైనా ఉందని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం మండలం లోని కొనకనమిట్ల కల్యాణ మండపంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. నియోజకవర్గ పరిశీలకులు మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం జగనన్న పరిష్కరించారన్నారు. వాలంటీర్లు, గృహసారథులు అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. 2024లో 175 సీట్లు సాధించే దిశగా అం దరూ పనిచేయాలని సూచించారు. కార్యక్ర మంలో కంభం మాజీ శాసనసభ్యులు ఉడు ముల శ్రీనివాసులరెడ్డి, ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొం డలు, మండల వైసిపి కన్వీనర్ మోర శంకర్ రెడ్డి, జిల్లా, మండల ఎస్సీసెల్ నాయకులు కోటేశ్వరరావు, బూదాల థామస్, పంచాయితీ కన్వీనర్ సూరవరపు వెంకటరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి పాల్గొన్నారు.

# వాలీబాల్ బాలికల క్యాంపు ప్రారంభం

**ప్రజాశక్తి-జరుగుమల్లి**

మండలంలోని పచ్చవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రకాశం జిల్లా అండర్-14 వాలీబాల్ బాలికల క్యాంపును సర్పంచి కొండాబత్తిన కృష్ణయ్య సోమవారం ప్రారంభించారు. కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామ పాఠశాలలో వాలీబాల్ క్యాంపు ప్రారంభించడం వల్ల పాఠశాలలోని క్రీడాకారులు మెళకువలు నేర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. పాఠశాల విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా టీంకు ఎంపికయ్యే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పద్మావతి, వ్యాయామ ఉపాధ్యాయురాలు రమేష్ ఉషారాణి పాల్గొన్నారు.


వాలీబాల్ క్యాంపు ను ప్రారంభిస్తున్న సర్పంచి కృష్ణయ్య

# ధ్రువీకరణ లేకుండా ఆధార్ సవరణలు వద్దు: కలెక్టర్

**ప్రజాశక్తి -బాపట్ల జిల్లా**

ఆధార్ కార్డులలో పుట్టినరోజు, చిరునామాలకు ధ్రువీకరణ లేకుండా సవరించే ప్రక్రియను అధికారులు అరికట్టాలని కలెక్టర్ కె.విజయకష్ణన్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరించే జిల్లాస్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సోమవారం ఏర్పాటయింది. ఈ నేపథ్యంలో జిల్లాస్థాయి కమిటీ తొలి సమావేశం కలెక్టర్ ఛాంబర్లో జరిగింది. ఆధార్ ఆధునీకరణ మార్గదర్శకాలపై రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ ఈ సందర్భంగా విడుదల చేశారు. బాలల ఆధార్ కార్డులు ఆధునీకరించే ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల ఆధార్ ఆధునీకరించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. 36 శాతం జిల్లాలో ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ నమోదు కాలేదన్నారు. జిల్లాలో పుట్టిన ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు ఉండాలన్నారు. ఐదేళ్ల లోపు ఒకసారి, 15 సంవత్సరాలకు ఒకసారి చిన్నారుల ఆధార్ కార్డులను విధిగా ఆధునీకరణ చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల కోసం ఏ ప్రాంతంలో శిబిరాలు నిర్వహిస్తారో సంబంధిత పాఠశాలల వివరాల జాబితాను అధికారికంగా ప్రకటించాలన్నారు. ఆధార్ ఆధునీకరణ కోసం తప్పనిసరిగా వేలిముద్రలతో పాటు ప్రభుత్వం జారీ చేసిన ధవీకరణ పత్రాలను వెంట తెచ్చుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 477 సచివాలయాలు ఉండగా 5:1 నిష్పత్తి ప్రకారం ఆధార్ కేంద్రాలు జిల్లాలో నడపాలన్నారు. ప్రస్తుతం 57 వార్డు సచివాలయాలలో ఆధార్ కేంద్రాలు నడుస్తున్నాయని చెప్పారు. మరో 39 సచివాలయాలలో ఆధార్ కేంద్రాలను మూడు రోజుల్లో ప్రారంభించాలన్నారు. పోస్టాఫీసుల్లో మరో 12 ఆధార్ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. ఆధార్ కార్డుల కోసం సేవారుసుము రూ.100కు మించి వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆధార్ కేంద్రాలను బాధ్యతతో సమర్థంగా నిర్వహించాలని చెప్పారు. బాపట్ల జిల్లాలో ఐదు నుంచి 15 సంవత్సరాల లోపు బాలలు తమ వేలిముద్రలను ఆధునీకరించాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ వేగంగా జరగడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఆధార్ కార్డుల నమోదులో అవకతవకలు, అక్రమాలు జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఆసుపత్రులలో గర్భిణులు ప్రసూతి సమయంలో శిశువులకు ఆధార్ నమోదు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్ కేంద్రాల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలు పక్కాగా అమలయ్యేలా అధికారులు చూడాలన్నారు. జిల్లాస్థాయి కమిటీలో సభ్యులుగా ఉన్న అధికారులు కేంద్రాలను తనిఖీ చేయాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ విధివిధానాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి సంబంధిత కేంద్రాల వద్ద గోడపత్రాలను ప్రచురించాలన్నారు. సమావేశంలో కమిటీ కన్వీనర్ డి.ఆర్.ఒ కె.లక్ష్మీశివజ్యోతి, కమిటీ సభ్యులు అదనపు ఎస్పీ మహేష్, ఆధార్ రీజనల్ ఆఫీసర్ సుశీల్ కుమార్, ఆధార్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్ బాబు, శిశు ఆధార్ కో ఆర్డినేటర్ వందనం, డి.పి.ఒ వై. శంకరనాయక్, డి.ఆర్.డి.ఎ. పీడీ బి.అర్జునరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి విజయమ్మ పాల్గొన్నారు.


ఆధార్ ఆధునీకరణ మార్గదర్శకాలపై రూపొందించిన గోడ పత్రాలను విడుదల చేస్తున్న కలెక్టర్


ప్రకృతి విపత్తు కిట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

## ప్రకృతి విపత్తు కిట్లు పంపిణీ

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

ప్రకృతి విపత్తు సమయాలలో మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ లో ఇటీవల ఒంగోలులోని పిటిసిలో ప్రత్యేక శిక్షణ పొందిన 300 మంది వాలంటీర్లకు ప్రకతి విపత్తు కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన వాలంటీర్లు ప్రకతి విప్తతు సమయాలలో ప్రజలకు మెరుగైన సేవలం దించాలన్నారు. కార్యక్రమంలో డిపిఒ జివి నారాయణ రెడ్డి, జడ్పీ సిఈఒ బి.జాలిరెడ్డి పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-పిసిపల్లి**

మండలంలోని గుంటుపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రంను సోమవారం ఎడిఎ ఇవి.రమణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఓ జి.వెంకటస్వామి, మాజీ వైస్‌ఎంపిపి డబ్బుగొట్టు మహేష్‌నాగ్, జేమ్స్, గ్రామ సర్పంచ్ శానం పేరమ్మ, ఎంపీటీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలి

### సిపిఐ పోరుబాట ధర్నా

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ పోరుబాట ధర్నా సోమవారం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు మాట్లాడారు. ధర్నా కార్యక్రమంలో డిహెచ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె నాసరయ్య, సయ్యద్ మౌలాలి, కె వీరారెడ్డి, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి పాల్గొన్నారు.

# వైద్యశాల అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే అన్నా రాంబాబు

**ప్రజాశక్తి-గిద్దలూరు**

ఏరియా వైద్యశాలకు వచ్చే ప్రతి రోగికీ మెరుగైన వైద్యచికిత్సలు అందించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. సోమవారం పట్టణంలోని ఏరియా వైద్యశాలలో నిర్వహించిన అభివద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే అన్నా మాట్లాడారు. వైద్యశాల అభివద్ధికి ప్రతిఒక్కరూ కషి చేసి.. ఓపి సేవలు పెరిగేలా చూడాలన్నారు. అనంతరం వైద్యశాల్లో రోగులకు అందుతున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలకు వచ్చే రోగులు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరూ చూడాలని సూచించారు. ముందుగా ఎమ్మెల్యే అన్నాను వైద్య సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, వైద్యశాల అభివద్ధి కమిటీ సంఘం సభ్యులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

# వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయి..

### టిడిపి గిద్దలూరు ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి

**ప్రజాశక్తి-గిద్దలూరు**

వైసిపి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరులో సోమవారం ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మొదటి రోజు నుండి ఈ రోజు వరకు ప్రజలపై ఆర్థిక భారం మోపటం తప్ప, ఒక్క సంక్షేమం కూడా అందించలేదన్నారు. ప్రజా వేదిక కూల్చటం మొదలుకొని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులు చేయటం, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం జగన్ ప్రభుత్వానికి అలవాటయ్యిందన్నారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల సంక్షేమానికి కషి చేయటం జరిగిందన్నారు. నేను గిద్దలూరు వాసిగా.. మీ కుటుంబ సభ్యుడిగా స్వయంగా పేదల కష్టాలు తెలుసుకున్నానని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మోడీగారి కృష్ణ, సాగనబోయిన రమేష్, పూల చంద్ర, పూల పద్మనాభం, నల్లగట్ల బ్రహ్మం, షేక్ సుభాని, గురక అల్లూరయ్య, ముద్దా విజయ్ కుమార్ (అబ్బు)7వ వార్డు కౌన్సిలర్ బిల్లా రమేష్ యాదవ్, 3వ వార్డు కౌన్సిలర్ పాలుగుళ్ల చిన్న శ్రీనివాస రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోపారపు గోపాల్ రెడ్డి, పట్టణ వైశ్య నాయకులు శివపురం మురళి, గర్రె సాయినాథ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

# మెరుగైన వైద్య సేవలందించండి: కలెక్టర్

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ప్రకాశం భవనంలోని స్పందన హాలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో జనవరిలో అత్యంత ప్రతిభ కనపరచిన ఐదుగురు వైద్యాధికారులకు కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు వైద్య పరీక్షలు, పిల్లల్లో వచ్చే జబ్బులు, ఎదుగుదల, పౌష్టికాహార లోపాలను గుర్తించేందుకు పరీక్షలు నిర్వహించాలన్నారు. బి.పి., షుగరు, నాన్ కమ్యూనల్, రిజిస్ట్రేషన్ రోగులకు రెగ్యులర్ చెకప్ చేయాలన్నారు. డాక్టర్ వైఎస్‌ఆర్ ఆరోగ్య శ్రీ పథకంలో చికిత్స పొంది డిశ్చార్జి అయిన రోగుల ఆరోగ్య పరిస్థితిపై నిరరతరం పర్యవేక్షించాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. వత్తిలో అద్భుత ప్రతిభ కనపరచిన వైద్యులు ఆకవీడు డాక్టర్ జి.కరుణ, పి.సి.పల్లి డాక్టర్ నాగరాజు లక్ష్మి, తాళ్లూరు (శివరామపురం) డాక్టర్ ఎన్. హనుమా నాయక్, బొట్లగూడూరు డాక్టర్ డి.హరిబాబు, తాళ్లూరు (వితలాపురం) డాక్టర్ షేక్ ఖాదర్ మస్తానీ ఉన్నారు. కార్యక్రమంలో డి.ఎం. హెచ్.ఓ. రాజ్యలక్ష్మి, డాక్టర్ డి.సురేష్ కుమార్, ఎఫ్.పి.సి. నోడల్ అధికారి డాక్టర్ మాధవీలత, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.


ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కలెక్టర్